నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
18 జులై 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# ఎస్‌ఎన్‌పాడు అభివృద్ధి లక్ష్యం

సూర్యప్రతినిధి, ఒంగోలు

సంతనూతలపాడు ప్రజల ఆకాంక్షలు, ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం, అభివృద్ధి ధ్యేయంగా ఎలాంటి ఒత్తిడులకు అవకాశం లేని పాలన అందించడం తన లక్ష్యమని ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య దూరం పెంచి అధికారుల్లో మనోధైర్యాన్ని దెబ్బతీసేలా టిడిపి వ్యతిరేకులు కొందరు ప్రజల్లో అపోహలు పెంచేలా సృష్టిస్తున్న ప్రచారంపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో అడుగులు వేస్తుంటే కొందరు దుర్మార్గులు ప్రజల్లో అపోహలు పెంచుతూ



గందరగోళం సృష్టించడం వారి హేయస్వభావానికి నిదర్శనం అన్నారు. ఒక వైపు ప్రజలకోసం నియోజకవర్గం అభివృద్ధి కోసం తాము శ్రమిస్తుంటే అధికారుల మనోస్థైరాన్ని దెబ్బతీసేందుకు వివాదాస్పద పద్ధతులను సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమకుర్తి సీఐ నియామకం విషయంలో తన ప్రమేయం

మిగతా 3లో

**టిడిపి వ్యతిరేకుల ప్రచారంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం**

**కొందరు కావాలనే ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు**

**మంచి పాలన కోసం మంచి అధికారుల సహకారం అవసరం**

**చీమకుర్తి సిఐగా సుబ్బారావును చూడాలని నేనే కోరాను**

**తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు: ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్**

### ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు ఘనత

# సీఎం చంద్రబాబుదే

**మీ భూములు మీకు కాకుండా చేసేందుకు వైసిపి కుట్ర**

**వివక్షతకు తావు లేకుండా అందరికీ అభివృద్ధి ఫలాలు**

**త్వరలో 45,000 మోటారు విద్యుత్ కనెక్షన్లు పంపిణీ**

**అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాం: మంత్రి గొట్టిపాటి**



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా చేపట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూమిపై ఉన్న అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని, అనైతిక చర్యలతో అసలైన లబ్ధిదారునికి తెలియకుండా అతని భూమిని ఎవరైనా కబ్జా చేస్తే ఆ భూమిపై సదరు యజమాని హక్కును కోల్పోయే విధంగా దుర్మార్గమైన చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని అటువంటి దుర్మార్గమైన చట్టాన్ని రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చెందుతుందని మంత్రి గొట్టిపాటి అన్నారు. మండలంలోని పుట్టవారి పాలెం అడ్డరోడ్డులో అతిథి గృహంలో బుధవారం మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తామని వివక్షత చూపబోమని తెలిపారు. తాను విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ సంవత్సరంలో 45 వేల నూతన విద్యుత్ మోటారు కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూస్తుందని అన్నారు. మండలంలో ఏఏ గ్రామాలలో విద్యుత్ లోడు ఎక్కువగా ఉందో చూసుకొని ఆయా గ్రామాలలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు

మిగతా 3లో

# నేర నియంత్రణలో రాజీపడను

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా ఏఆర్ దామోదర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీని ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్)ఎస్‌వి. శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, అన్ని సబ్ డివిజనల్ డిఎస్పీలు, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం మరియు డీజీపీకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లాతో మంచి అనుబంధం ఉందని, ఒంగోలు



లో ప్రొబేషనరీ డిఎస్పీగా, విజయనగరం జిల్లా ఎస్పీగా ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ఎస్పీగా పని చేశామన్నారు. జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణ విషయంలో ఎటువంటి

మిగతా 3లో

**జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం**

**సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలపై ప్రత్యేక దృష్టి**

**ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏఆర్ దామోదర్ బాధ్యతలు స్వీకరణ**

**పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపిన పోలీసు అధికారులు**

# డ్రగ్స్ భూతం అంతం.. నా పంతం

**ప్రత్యేక వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని వణికిస్తున్న డ్రగ్స్ భూతాన్ని అంతం చేయడానికి, ప్రజల్లో అవగాహన పెంచడమే అత్యంత ప్రధానమని నమ్మారు ఆస్టోనా ట్రస్ట్ ఎండీ నరిసెట్టి భాను. దీని కోసం ఆయన ప్రత్యేకంగా వాహనాన్ని సిద్ధం చేశారు. డ్రగ్ ఫ్రీ ఒంగోలు, డ్రగ్ ఫ్రీ ప్రకాశం, డ్రగ్ ఫ్రీ ఆంధ్రా అనే నినాదాలతో ఈ ప్రత్యేక వాహనం సిద్ధమైంది. దీన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు బుధవారం సాయంత్రం అద్దంకి బస్టాండ్ వద్ద ప్రారంభించారు. గత ప్రభుత్వంలో ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో, గంజాయి, డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. దీన్ని అరికట్టేందుకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు



చేపడుతుందన్నారు. అందుకు స్వచ్ఛందంగా ఆస్టోనా ట్రస్ట్ ద్వారా భాను ప్రయత్నం అభినందనీయమన్నారు. ఈ వాహనంలో యాంటీ డ్రగ్స్, బెట్టింగ్, స్పీడ్ బైకింగ్‌కి సంబంధించిన ప్రత్యేకమైన ఆడియో టేపులు ప్లే అవుతాయని, డ్రగ్స్ వినియోగం, బెట్టింగ్, స్పీడ్ బైకింగ్ వల్ల జీవితాలు ఎలా చిధ్రమవుతామో చెప్పి యువతను చైతన్యపరచడమే తమ లక్ష్యమని భాను అన్నారు. త్వరలో జిల్లా అంతటా ప్రచారం చేపడతామని ఆయన తెలియజేశారు.



## రాష్ట్ర ప్రభుత్వం ఎరుకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: దేవరకొండ రాము



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామం నందు ఏకలవ్యుని జయంతి సందర్భంగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు దేవరకొండ రాము ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండ రాము మాట్లాడుతూ ఎరుకుల కులస్తులు అనాదిగా నిరాదరణకు గురవుతున్నారని ప్రభుత్వాలన్నీ వారికి ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు ప్రకటనకే పరిమితమవుతాయని ఆచరణకు నోచుకోవట్లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఎరుకుల అభివృద్ధికి బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టాలని నిధులతో కూడినటువంటి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చుక్కా పౌలు, మోట రామారావు, రఘు, ఉయ్యాల శివ, జే నాగరాజు, ఎంపీపీ చిన్నపోతుల హరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు ఎస్బీఐ రుణాల అంశాలపై అవగాహన కార్యక్రమం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని విజయలక్ష్మి పురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆఫీసు ఆవరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు అధ్యక్షతన మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేయబడి రాత్రి వరకు జరిగిన బ్యాంక్ అధికారులతో మాజీ సైనికుల ములాఖాత్ కార్యక్రమంలో పాల్గొని మాజీ సైనికులకు, వితంతు వులకు పలు అంశాలపై అవగాహన కల్పించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాపట్ల మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఆనంద్ బాబు. కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ మేనేజర్ ఆనంద్ బాబు తో పాటు మిగిలిన బ్యాంక్ అధికారులు కూడా మాజీ సైనికులకు బ్యాంక్ పరంగా వర్తించే అనేక సదుపాయాల గురించి, ఎస్బిఐ వారు సైనికుల కోసం ఎన్నో ఉపయోగాలతో ప్రవేశపెట్టిన డిఫెన్స్ శాలరీ ప్యాకేజ్ (డి.ఎస్.పి అకౌంట్) గురించి, పెన్షన్ ల పై వర్తించే లోన్ లు గురించి, క్రెడిట్ డెబిట్ కార్డుల గురించి సంక్షిప్తంగా, డాక్యుమెంటేషన్ గురించి వివరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు త్వరి



తగతిలోను సులభతరంగా ను సైనికులకు అందించే సేవలను ఉపయోగించు కోవాలి అని బ్యాంక్ అధికారులు విజ్ఞప్తి చేశారు.మాజీ సైనికుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా అధ్యక్షులు ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు ను ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సహా బ్యాంక్ అధికారులు దుశ్శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ తమ అమూల్యమైన సమయాన్ని సైతం మాజీ సైనికుల కోసం కేటాయించి, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఒక విధంగా తమ దేశ భక్తిని సైతం చాటుకునే విధంగా మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు అవగాహన కల్పించిటమే కాకుండా పలు విషయాలపై ఉన్న అనేక అనుమానాల ను నివృత్తి చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాపట్ల శాఖ చీఫ్ మేనేజర్ ఆనంద్ బాబు కి వారి బృందానికి మాజీ సైనికుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తమ అసోసియేషన్ కార్యా లయానికి మొదటి సారిగా విచ్చేసిన చీఫ్ మేనేజర్ ఆనంద్ బాబు ను మాజీ సైనికులు ఘనంగా సన్మానిం చి కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్ర మంలో ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ లు శ్రీనివాసరావు, ఏసయ్య, శ్రీనివాస్, స్వాములు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్య క్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్ల మంద, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, షేక్ కరీముల్ల, సీనియర్ మహిళా సభ్యురాలు మాధ వీలత సహా వితంతువులు, మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన దళిత సంఘాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ వెంకట మురళి ని అంటరానితన నిర్మూలన పోరాట సమితి,మాల మహానాడు ప్రతినిధులు కలసి అభినందించడం జరిగింది. బాపట్ల జిల్లాలో దళితవాడలో పూర్తిగా పారిశుధ్యం లోపించిందని పంచాయతీ స్థాయిలో అగ్రకులాలు నివాసం ఉండే ప్రాంతంలో పంచాయతీ సిబ్బంది సుబ్రం చేస్తున్నారు కానీ దళితవాడలు మాత్రం మురికివాడలుగా మారాయని, ఎస్సీ ఎస్టీ కేసులు పరిష్కరించడంలో బాపట్ల జిల్లా వెనకబడిందని ఎస్సీ ఎస్టీ కేసులు పైన ప్రతినెల రివ్యూ జరగాలని ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు రావాల్సిన ఎక్స్‌గ్రేషన్ అందడం లేదని అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక కలెక్టర్ వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలో కొన్ని గ్రామాలకు వెళ్లొద్దామని నాయకులుగా మీరు



కూడా రావాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ని కలిసిన వారిలో రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, బాపట్ల జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మంచాల ఆనంద్ కుమార్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు, తగరపు రవికుమార్, కొండేటి వేణు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## యాచకుడు రైలు కింద పడి మృతి



బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల మండలం కొండుబొట్ల వారిపాలెం వద్ద 60 సంవ త్సరాల వృద్ధుడు విజ యవాడ చెన్నై వెళ్ళు పినాకిని రైలు కిందపడి మరణించాడు. జి ఆర్ పి వారు రైలు పట్టాల వెంబడి ఉన్న కాళీ వాటర్ బాటిల్, ప్లాస్టిక్ వ్యర్థాలు వేరుకునే యాచకుడని తెలిపారు. వారు కేసు నమోదు చేసి మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాల కు తరలించి శవ పరీక్ష గది నందు భద్రపరిచారు.

## బుల్లియ్య కుటుంబంకు ఆర్ధిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం పడమట యాదవపాలెంకి చెందిన దబ్బకూటి బుల్లియ్య మరణించారు. పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణమూర్తి సహకారంతో కోఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000 లను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాగిత విజయరాజు, దేవరంపాటి రాజా, వడ్లమూడి మల్లిఖార్జున్, మద్దిబోయిన బుల్లియ్య, కోనయ్య, గవిని శ్రీనివాసరావు, బాబావాలి,షేక్ సుభాని, జోగి పసి, మౌలాలి, కనగాల సుభని,చంద్రం, సుభాని,పమిడి తిరుపతయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాపట్ల జీవనాడి టౌన్ హాల్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సర్వ కళల కేంద్రంగా, బాపట్ల జీవనాడిగా టౌన్ హాల్ విరాజిల్లుతున్నది. అనాదిగా ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు పట్టుగొమ్మగా నిలిచింది. మరెన్నో చారిత్రక ఘటనలకు వేదికగా భాసిల్లుతుంది. తెలుగు ప్రజల స్వరాష్ట్రవాంఛకు టౌన్ హాల్ ముత్యాల పందిరి వేసింది. ఎందరో జాతీయ నాయకుల ప్రసంగాలకు సాక్షీభూతంగా నిలిచింది. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టింది.1913 లో ప్రథమాంధ్ర మహా సభ ఇక్కడే జరిగింది. ఇలా టౌన్ హాల్ ఆంధ్రోద్యమానికి పురుడు పోసింది. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బీజం వేసింది. టౌన్ హాల్ కు 1905 జూలై 17న అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్



బ్రూడీ ప్రారంభోత్సవం చేశారు. టౌన్ హాల్ ది 12 దశాబ్దాల చరిత్ర. ఇది ఎందరో కవులు, కళాకారులకు ఆలంబనగా నిలిచింది.చారిత్రక టౌన్ హాల్ 119వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, అక్కడి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నాటి టౌన్ హాల్ వ్యవస్థాపకులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, పౌర సమాఖ్య నాయకులు డాక్టర్ బి శరత్ బోస్, డాక్టర్ కె విజయకుమార్, జమ్ముద్ భాషా,రమణ కుమార్, జీవి, సీనియర్ సిటిజన్స్ నాయకులు జీవి బ్రహ్మం, శ్రీహరిరావు వెంకటేశ్వర్లు, విశ్రాంత అధ్యాపకులు సి హ చ్ వి వి సత్యనారాయణ, జి శాంతారామ్,శర్మ, హేతువాద నాయకులు కరణం రవీంద్ర, రామ్మూర్తి, ఉపాధ్యాయులు గురజాల శ్రీనివాస రావు, అధ్యాపకులు మద్ది. ప్రసన్నాంజనేయులు, వాసుదేవరావు, వేంకటేశ్వర రెడ్డి, పుర ప్రముఖులు ఎ. మల్లికార్జున, గంటా శంకరరావు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రజలకు నిష్పక్షపాతమైన సేవలు అందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని మహిళలకు చిన్నపిల్లలకు సంబంధించిన నేరాలు మీద ప్రత్యేక దృష్టి సాధిస్తామని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జూలై 17 న బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన ఎస్పీగా వేద మంత్రోచ్ఛారణల నడుమ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, జిల్లాలోని శాంతిభద్రతల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ ఐపీఎస్ ట్రైనింగ్ అనంతరం మొదటగా కర్నూలు జిల్లాలో ట్రైనింగ్ ఎస్పీగా పనిచేసి, అనంతరం అసాల్ట్ కమాండర్ గా, చింతపల్లి ప్రాంతానికి అడిషనల్ ఎస్పీగా, కడప జిల్లా అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించి, ఎన్నికల సమయంలో 2024 ఫిబ్రవరిలో గుంటూరు ఎస్పీగా బాధ్యతలు చేపట్టి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా బాపట్ల జిల్లాకి నియమించినట్లు తెలిపారు. మహిళలు చిన్నపిల్లల పట్ల జరిగే నేరాలు మీద ప్రత్యేక దృష్టి పెడతామని, పెండింగ్ కేసుల విచారణలో సాంకేతికతను జోడించుకొని వేగంగా దర్యాప్తు చేస్తామని, సముద్రతీర ప్రాంతంలో భద్రత చర్యలపై మరింత దృష్టి పెడతామని, జిల్లా ప్రజలకు నిష్పక్షపాతమైన సేవలు అందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్ కి వచ్చి వారి సమస్యలు చెప్పుకొనే విధంగా చూస్తామని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కట్టడి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోయే రోజులలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలియపరచడానికి హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రారంభిస్తామన్నారు. జిల్లా ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గురించిన సమాచారం పోలీస్ శాఖకు అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లా ప్రజలు మీడియా మిత్రులు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.అనంతరం అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేస్వర్, రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, బాపట్ల డిఎస్పి సిహెచ్. మురళీకృష్ణ కృష్ణ, చీరాల ఇంచార్జ్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్ జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు తదితరులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాలు అందించారు.

## సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ చినగురువులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజాంపట్నం సామూజిక ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ చినగురువులు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. వాతావరణం లో సీజన్ మారినప్పుడల్లా క్రిములు కూడా మారుతా యి అన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం మరియు నీరు కలుషితం అవడం జరుగుతుం దన్నారు. దీంతో నీటి నిల్వ వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, వ్యాధులు నీటి కలుషితం వలన కామెర్లు, వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. వాతావరణం మారినప్పుడు చల్లగాలి తలిగినప్పుడు దగ్గు, జలుబు, గొంతులో ఇన్ఫెక్షన్ జ్వరంతోపాటు శరీరంలో కఫం తొందరగా బయ టికి రాదని కఫం లోపల ఉండటం వలన త్వరగా ఇన్ఫెక్షన్ చేరుతుందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుందని జ్వరాలు ఎక్కువగా చోకే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండటా నికి దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాసి చల్లార్చిన నీరు త్రాగాలన్నారు. బయట ఆహారం కు దూరంగా ఉండి ఇంటిలో తయారుచేసిన ఆహారాన్ని తీసుకోవాలని బాగా ఉడికించిన పదార్థాలను తీసుకోవాలని ఆయన చెప్పారు. అంతేకాక చేతులు శుభ్రంగా కడుక్కోవాలని జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలన్నారు. రోగ నిరోధక శక్తి పెరగటానికి సి విటమిన్ ఉన్న పండ్లు తీసుకోవాలని ఆయన సూచించారు. సీజన్ వ్యాధులకు సంబంధించి లక్షణాలు కనిపిస్తే మీ సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో అందించే ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్ చినగురువులు తెలియజేశారు.





# మానవులందరికీ శుభం కలగాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సర ప్రారంభమవుతుందని పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్య కోసం, మనవాహక్కుల కోసం జరిగిన చరితాత్మక పోరాటం ముహర్రం పండగని రాయలసీమ, తెలంగాణ , కోస్తా ఆంధ్ర తదితర జిల్లాలోని నిజాం నవాబు పాలిత ప్రాంతాల్లో మూహర్రం పండగను ముస్లిమ్ లే కాకా అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా పీర్ల పండుగ కొనసాగుతుంది. అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొండవీడు, తంగేడు, ఆయాప్రాంతాలతో పాటు నరసరావుపేట పార్లమెంట్, నరసరావుపేట నియోజకవర్గంలోని, నరసరావుపేట పట్టణంలోని నాయబ్ బజార్ బారిమమ్ పంజాలు, కోటబజార్, గాంధీ చౌక్ తదితర ప్రాంతాల్లో పీర్ల చావిడిల్లో అలాబా అగ్ని గుండాల్లో పిర్లు దుకడం తెలిసిందే పట్టణ ప్రధాన విధుల్లో ఉరిగింపుగా వెళ్ళి కార్బలా కుబయలుదేరి వెళతాయి.

ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఆయా మసీదుల ముఫ్తీలు, మౌలలు పేష్ మామ్‌లు, మౌజన్ లు, ముస్లిమ్ మత గురువులతో పాటు సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్‌కే జిలానీ మాలిక్, మాజి కౌన్సిలర్ మస్తాన్‌వలి, షేక్ సమీఉల్లా, ముఫ్తీరైస్ అహ మ్మద్, షేక్ రబ్బానీ, నాగుర్, కరిముల్లా, బాజీ, నన్నేసా, అమీర్, అహమ్మద్, బాషా, హుస్సేన్, షేక్ ఆర్ధుఫ్, సుభాని, నజీర్, లాలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ పవిత్ర మొహర్రం పుణ్య దినాల సందర్భంగా మానవులందరికీ శుభం కలిగేలా చూడాలని, ఆఅల్లాహ్‌ను కోరుకుంటున్నామన్నారు. అమర వీరులు ఇమామ్ హసెన్, ఇమామే హుస్సేన్, సమాజం కోసం ప్రాణ త్యాగం చేశారే తప్ప, అన్యాయమైన అధికారానికి తలఒగ్గ లేదన్నారు. ఇదే ఆదర్శంగా పరుల క్షేమాన్ని కాంక్షిస్తూ జీవితాన్ని గడపడమే మన కర్తవ్యం కావాలనీ, అప్పుడే సమాజం వికసిస్తుందనీ పేర్కొన్నారు. అనంతరం పెద్ద మసీదు వద్ద షర్బత్ (పానకం) పంపిణీ చేశారు.

# సాగర్ జలాల విడుదల హర్షణీయం:ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రజల అవసరాలు తీర్చేందుకు సాగర్ జలాలు విడుదల చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వం తీసుకున్న చొరవ హర్షణియమని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. పల్నాడు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఎన్ఎస్పి కుడి ప్రధాన కాలువ ద్వారా బుధవారం నీటిని విడుదల చేయడం ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధగా నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రజల అవసరాలను ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి పట్ల ప్రభుత్వం స్పందన ఎనలేనిదన్నారు.

సాగర్ నీటి ద్వారా చెరువులను యుద్ధ ప్రాతిపదికన నింపాలని అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఎస్‌ఎన్‌పాడు అభివృద్ధి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** లేకుండా నియామకం జరిగిందని జరుగుతున్న ప్రచారం అవాస్తవని ఈ వ్యవహారం తనకు తెలిసే జరిగిందని అన్నారు. ప్రజలకు మంచి పాలన అందించేందుకు మంచి అధికారుల సహకారం అవసరమని అందులో భాగంగా సిఐ సుబ్బారావు నియామకం చూడాలని తెలిపినట్లు పేర్కొన్నారు. తనకు తెలియకుండానే పోస్టింగ్ ఇచ్చారనేది ఆవాస్తవం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ పోస్ట్ కోసం ఎవరైతే పోటీ పడ్డారో ఆ అధికారులు వారి అనుచరులు ఇలాంటి ఆరోపణలు సృష్టించి ప్రచారం చేస్తున్నారన్నారు. పారదర్శకమైన ప్రజాపాలన తమ లక్ష్యమని అందుకోసం నియోజవకర్గంలోని ప్రజలసమస్యలు తెలుసు కుంటూ, నియోజకవర్గం అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులపై పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని అన్నారు. టిడిపి వ్యతిరేకులు ఇలాంటి ప్రచారాలు మానుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని తెలియజేశారు.

# నేరాల నియంత్రణలో రాజీపడను





**మొదటి పేజీ తరువాయి** రాజీ పడేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా భావిస్తున్న గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అదే విధంగా గంజాయి అరికట్టుటకు తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలు, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడినా, ప్రోత్సహించినా శాంతి భద్రతలకు ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామ న్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారి టస్తామని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తామని, సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. అందరి సహకారంతో జిల్లాను నేర రహితంగా నిలిపేందుకు, పోలీసులు సేవాభావంతో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, నాయకులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు ఘనత సీఎం చంద్రబాబుదే

**మొదటి పేజీ తరువాయి** ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని మండల విద్యుత్ శాఖ ఏఈ దీపక్‌రెడ్డిని ఆదేశించారు. రానున్న రోజులలో నాణ్యమైన విద్యుత్తును రైతులకు వినియోగదారులకు అందిస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్‌బాబు, బాపట్ల టిడిపి మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి నాగుబోతూ సుజాత, మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు గాడిపత్రి వెంకటరావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వరరావు దిశదినకర్మలో దామచర్ల, షేక్ రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని 36వ డివిజన్‌లో బుధవారం జరిగిన కొల్లూరి కోటేశ్వరరావు దశదిన కర్మ కార్యక్రమంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. కోటేశ్వరరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి వెంట పార్టీ నేతలు ఉన్నారు.



## వైసిపి ప్రభుత్వ పాలన దోపిడీమయం

### అక్రమాలను వెల్లడించేందుకే శ్వేతపత్రాలు

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూకబ్జాలు

### ఇళ్ల స్థలాల కొనుగోలు అవినీతిమయం

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వపాలనలో ఐదేళ్లు దోపిడీమయంగా సాగిందని, వైసిపి నేతల అక్రమాలు దోపిడీలు ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా కూటమి ప్రభుత్వం శ్వేత పత్రాలను విడుదల చేస్తుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్నో ఆశలతో ప్రజలు వైసీపీకి అధికారం ఇచ్చారని, ప్రజల ఆశలను ఆకాంక్షలను కొల్లగొట్టి అక్రమ సంపాదన ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగించారని ధ్వజమెత్తారు. పేదల ఆశలపై నీళ్లు చల్లి అరాచక పాలనతో అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో సాగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేస్తుందన్నారు. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతు న్నామని వెల్లడించారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్ప కూల్చిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారని, జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించారని తెలిపారు. మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టకోవచ్చునని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయము - బేస్తవారిపేట

ఆర్.ఓ.సి.నెం. 25/2024 టెండరు నోటీసు తేది: 16-07-2024

ప్రకాశం జిల్లా, బేస్తవారిపేట మండలం, బేస్తవారిపేట గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెలిపిన ప్రజారోగ్య సామానులు మరియు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు, కొబ్బరి నూనె, సబ్బులు, రక్షిత మంచినీటి సరఫరా పథకం విడి సామానులు 2024-2025 సంవత్సరమునకు సరఫరా చేయుటకు మరియు 01-07-2024 నుండి 30-06-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు ఈ దిగువ తెలిపిన పోస్టులలో టెండరు పద్ధతిపై పని చేయుటకు సీల్డు వేసిన టెండర్లను తేది : 24-07-2024న ఉదయము 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు బేస్తవారిపేట గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద ఈ దిగువ సంతకం దారునిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా టెండర్లలో పాల్గొన వచ్చును. సకాలములో రాని టెండర్లను మరియు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదు జతపరచని టెండర్లను తిరస్కరించబడును. టెండర్లను వాయిదా వేయుటకు గాని రద్దు పరుచుటకు గాని పంచాయితీ కార్యదర్శి గార్కి అధికారము కలదు. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. నెం. | టెండరు వివరములు | కాలము | కావలసిన సంఖ్య | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | 2024-2025వ సం॥నకు ప్రజారోగ్య సామానులు సరఫరాచేయుట | 2024-2025 సం॥ | | రూ. 2,000.00 |
| 2. | 2024-2025 సం॥నకు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు కొబ్బరినూనె, సబ్బులు సరఫరాచేయుట. | 2024-2025 సం॥ | | రూ. 2,000.00 |
| 3. | 2024-2025 సం॥నకు రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ కొరకు విడి సామానులు సరఫరా చేయుట. | 2024-2025 సం॥ | | రూ. 2,000.00 |
| 4. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు 24 మంది పారిశుద్ధ్య పనివారలను (స్వీపర్లు) సరఫరాచేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 24 మంది | రూ.200/- ఒక్కరికి |
| 5. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు శానిటరీ మేస్త్రీని సరఫరా చేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 1 రు | రూ.200/- ఒక్కరికి |
| 6. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు ట్రాక్టరు డ్రైవర్లు-2 మరియు చెత్త ఆటో డ్రైవర్ - 01 (లైసెన్సు ఉన్న వారు మాత్రమే) | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 3 రు | రూ.200/- ఒక్కరికి |
| 7. | టెండరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు టర్న్‌కాక్‌లుగా పని చేయుటకు గాను -07గురుని సరఫరా చేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 7 రు | రూ.200/- ఒక్కరికి |
| 8. | టెండరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు టర్న్‌కాక్(కం) ఫిట్టర్‌గా పని చేయుటకు గాను -01సరఫరా చేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 1 రు | రూ.200/- ఒక్కరికి |
| 9. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు ఎలక్ట్రీషియన్లు -02 సరఫరా చేయుట | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | ఇద్దరు | రూ.200/- ఒక్కరికి |
| 10. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (టెక్నికల్ క్వాలిఫై గలవారిని) సరఫరా చేయుట - 01 | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 1రు | రూ.200/- ఒక్కరికి |

గమనిక : 1) గ్రామ పంచాయితీలో సాధారణ నిధులు పుష్కలముగా ఉన్నప్పుడు మాత్రమే బిల్లులు చెల్లించబడును.
2) టెండరు దారుని సేవలు సంతృప్తికరముగా లేనియెడల వారి టెండరును రద్దు చేయబడును.

సం// జి. నరేంద్ర
పంచాయితీ కార్యదర్శి Gr-II, , గ్రామ పంచాయితీ - బేస్తవారిపేట

## గుంటూరు రేంజ్ ఐజి ని కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన తుషార్ డూడి గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి ని జూలై 17న బుదవారం గుంటూరు ఐజీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. బాపట్ల జిల్లా శాంతిభద్రతల రక్షణ కార్యక్రమాలు పై వివరించినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

## రాష్ట్ర పునర్నిర్మాణంలో అందరం భాగస్వామ్యులవుదాం: సోమరౌతు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జనసేన పార్టీ సిద్దాంతాలు, భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్నబి డ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కల్యాణ్ అని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం కానున్న నేపధ్యంలో ఆమె మాట్లాడారు. కష్టం, ధర్మం తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు.జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యతం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు.ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు.అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్య కర్తలకు,వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉం టుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్యమన్నారు.గత సంవత్సరంలో సుమారు ఆరు లక్షల కు పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యా యని,ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పనిచేశారన్నారు.ఈ నెల 18 నుంచి 28 వ తారీఖు వరకు జరిగే క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయి లో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పునర్నిర్మాణం చేసేందుకు అహరహం కృషిచేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సోమరౌతు అను రాధ అన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని కలిసిన కూటమి నేతలు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండల జనసేన, టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ క్యాంపు కార్యాలయంలో కలిసిన కూటమి నాయకులు ఎన్నికల్లో మండలంలో ఆధిక్యత కోసం కష్టపడి పనిచేసినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని సమస్యలను రాజకీయ పరిస్థితులను గ్రామాల్లో కూటమి అభివృద్ధి కోసం చేస్తున్నకృషిని ఎమ్మెల్యేకు వివరించగా మండలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు ఉపయోగపడే విధంగా తీసుకున్న నిర్ణయాలు అదేవిధంగా సంక్షేమ పథకాల అములుకు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని కలిసినవారిలో మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, కూటమి నాయకులు యార్లనారాయణ, ఉల్లిపాయల సుబ్బారాయుడు, పొర్ల రాంబాబు, వెంకీ, సంగిశెట్టి సాయి తదితరులు ఉన్నారు.

# నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### మొహర్రం వేడుకల్లో మంత్రి గొట్టిపాటి





అద్దంకి, మేజర్‌న్యూస్: నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మొహర్రం పండుగ సందర్భంగా గురువారం సాయంత్రం అద్దంకి మండలం మణికేశ్వరంలో జరిగిన వేడుకుల్లో ఆయన పాల్గొన్నారు. నాలుగురోడ్ల కూడలి వద్దకు వచ్చిన మంత్రికి ముస్లింసోదరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ముస్లింపీర్లు ఉన్న ప్రార్థనామందిరం వద్దకు చేరుకున్నారు. జెండాచెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి నమస్కరించారు. అనంతరం రచ్చబండ వద్ద గ్రామస్తులను పేరుపేరుగా పలుకరిస్తూ మాట్లాడారు. గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామమైనందున అనేక సమస్యలు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయని,వాటిని కూటమి ప్రభుత్వ హయాంలో పరిష్కరిస్తామన్నారు. బహుళార్థసాధక ప్రాజెక్టుగా ఉన్న గుండ్లకమ్మ జలాశయం ఉద్దేశ్యాన్ని గత పాలకులు దెబ్బతీశారన్నారు. కేవలం ఇసుక తవ్వకం కోసమే కొట్టుకుపోయిన గేట్లు ఏర్పాటు చేయలేదన్నారు. సుమారు వెయ్యి కోట్ల వరకు ఇసుక ద్వారా గత పాలకులు ఆర్జించినట్లు చెప్పారు. ప్రస్తుతం గేట్లు మరమ్మతులు శరవేగంగా జరుగుతున్నాయని, రెండు నెలల్లో వాటిని పూర్తిస్థాయిలో బిగిస్తామన్నారు. గత ప్రభుత్వం రెండు వేలున్న పింఛన్ ను మూడు వేలుగా పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, తెదేపా ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే ఇచ్చిన మాటకే కట్టుబడి వెయ్యి రూపాయలను ఒకేసారి పెంచడంతోపాటు మూడు నెలల బకాయిలతో కలిపి 7వేలు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ముంపు గ్రామస్తుల సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ముందుగా కొంగపాడు గ్రామస్తులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు మంత్రి దృష్టికితీసుకెళ్లారు. గ్రామాలలోని అన్ని రకాల సమస్యలను ప్రణాళికబద్ధంగా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు ఉన్నారు.

## నాణ్యత, నమ్మకానికి పెట్టింది పేరు బాటా షూస్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని నెల్లూరు బస్టాండ్ వద్ద గల రమ్యా హెూటల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బాటా షూస్ షో రూంను ఒంగోలు పార్లమెంట్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌లు ప్రారంభించారు. అతిథులతో పాటు పాల్గొన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్‌లను నిర్వహకులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నాణ్యత నమ్మకానికి పెట్టింది పేరుగా బాటా షూస్, చప్పల్స్ మంచి బ్రాండ్‌గా ఇండియాలో గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. బాటా షూ స్టోర్ దేశవ్యాప్తంగా విస్తృతంగా వ్యాపించి వినియోదారుల మన్ననలను పొందిందన్నారు. దేశ వ్యాప్తంగా వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఆకాంక్షించారు. అతిథులను స్టోర్ మేనేజర్ షేక్ ఆసిఫ్ సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాటా షూస్ స్టోర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జనరల్ మేనేజర్ డానియల్, బాటా షూస్ స్టోర్ ఆంధ్రప్రదేశ్ రిటైల్ మేనేజర్ ఆసిష్ అబ్రహం, బాటా షూస్ స్టోర్ డిస్ట్రిక్ మేనేజర్ సుర్ విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

## చేనేత శాఖా మంత్రిణి ని సత్కరిస్తున్న చేనేత నేతలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో చేనేత-జౌళి శాఖ మంత్రిణి యస్ సవిత ను భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన పలువురు చేనేత నేతలు,తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మంత్రికి పుష్పకూర్చాలని నుంచి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారుచేనేత సమస్య లను ఆమెకు వివరించారు.మంత్రిని కలిసిన వారిలో పులిమి.డోలా శివకుమార్ (తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి) డోకుపర్తి. గోపాలరావు ఆకురాతి.చిరంజీవి తిరువీధుల. కాళిదాసు తదితరులున్నారు.

## ఘనంగా గాదె మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని వైయస్ఆర్ ఐలాండ్ సెంటర్ నందు గాదె యువసేన ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి అత్యంత ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,డేగల రవి రెడ్డి, అలవల అశోక్ రెడ్డి,బాల శివకృష్ణారెడ్డి, పులి నాగేశ్వ రరావు,కుంచల కిరణ్ కుమార్ రెడ్డి,పులి సాయి శ్రీధర్ రెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి, పులి దినేష్ రెడ్డి,గోవతోటి అజయ్బు,పులుగు సుబ్బారెడ్డి, మారు బోయిన భరత్ రెడ్డి మరియు గాదె యువసేన,గాదె అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే... పవన్ కళ్యాణ్ ఆశయం

- జనసేన సభ్యత్వ నమోదుతో భీమా సౌకర్యం
- పట్టణాభివృద్ధికి మంత్రి అనగాని ప్రత్యేక చర్యలు




రేపల్లే, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టినట్లు పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ తెలిపారు. జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని ఈనెల 18 నుండి 21 వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసేమన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల మందిని పార్టీలోనికి ఆహ్వానించాలనే ఉద్దేశంతో క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా జనసేన పార్టీ నిర్వహిస్తుందని చెప్పారు. పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలకు అం డగా ఉండాలనే ఉద్దేశంతో సభ్యత్వతో పాటు బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రూ. 500 రూపాయల తో పార్టీ సభ్యులుగా చేరిన కార్యకర్తలకు సహజ మరణనికి రూ .5 లక్షల రూపాయలు, గాయపడితే రూ 50 వేల రూపాయలు భీమా సౌకర్యం అందించనున్నట్లు వివరించారు. ఈ మేరకు పట్టణంలో గత ప్రభుత్వం పాలనలో ఉన్న ప్రజా సమస్యలు పై జనసేన పార్టీ నిరంతరం పోరాటం చేసిందని గుర్తు చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి రాజ్య మేలిందన్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ పురపాలకసంఘం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అన్ని అమలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలి పారు. పట్టణములో శానిటరీ ఇన్స్పెక్టర్ లేకపోవడం, సచివాలయ ఉద్యోగులు శానిటేషన్ విధులు సక్రమంగా నిర్వహించక పోవటంతో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించి పారిశుద్ధ సమస్యలను పరిష్కరించేం దుకు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల సమయం లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ కన్నా, నాయకులు కార్యకర్తలు కన్నా ప్రజల సంక్షేమమే ముఖ్యమని భావించి నూతన ప్రజా పభుత్వం ఏర్పడేందుకు విశేషమైన కృషి చేశారని కొనియాడారు. పార్టీని బలోపేతం చేసేందుకు క్రియాశీల సభ్యత్వ నమోదు కొరకు 15 మంది వాలంటీర్లను పార్టీ నియమించిందని చెప్పారు. సభ్యత్వం కొరకు 970 3 149 159 నెంబర్ కు కాల్ చేస్తే వాలంటరీలు వచ్చి ఇంటి వద్ద సభ్యత్వం నమోదు చేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు పట్టణంలో ఏ సమస్యలు ఉన్న ప్రజలు జనసేన పార్టీ కార్యాలయంలో సంప్ర దిస్తే రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కార్య క్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్లు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్లుగా విధులు నిర్వహిస్తున్న కొంతమంది స్వచ్ఛభారత్ యూనియన్ నాయకులు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ని మంగళవారం తాడేపల్లి ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్లు కలిశారు. ఉద్యోగ భద్రత, జీతాల పెంపు, తదితర సమస్యలపై యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారని త్వరలోనే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ల యూనియన్ నాయకులు కోటేశ్వరరావు, శాస్త్రి, షేక్ ప్రకృదీన్ ఉన్నారు.



## శ్రీ లలిత అవుట్‌లెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రోడ్డులోని శ్రీ లక్ష్మీవెంకటసాయి ఆయిల్స్ నిర్వాహకుల ఆహ్వానంతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లలిత ఎక్స్ క్లూజివ్ అవుట్ లెట్ ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులను తృప్తిపరుస్తూ, నాణ్యమైన సరుకులు అందిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, లవఫణీంద్ర ఆర్య వైశ్యులు కొత్తూరి వెంకట సుధాకర్, కోట కిషోర్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, సుధీర్, వేముల సుకుమార్, బొగ్గవరపు రమేష్, ఇస్కాల మురళీకృష్ణ, కాకర్ల సురేష్, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇంకా పలువురు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు : గొట్టిపాటి లక్ష్మి






దర్శి, మేజర్‌న్యూస్: చిత్తశుద్ధి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమి లేదని అందుకు నిదర్శనం ఏకలవ్యుడు అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఏకలవ్య వేడుకలలో ఆమె పాల్గొని ఏకలవ్యుడు చిత్రపటానికి పూల మాల వేశారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఏకలవ్యుడు ద్రోణాచార్యుని దగ్గర చదువుకోవాలని చాలా కోరికగా ఉండేది, రాజ్య చట్టానికి కట్టుబడ్డ ద్రోణాచార్య అతన్ని తన విద్యార్థిగా అంగీకరించలేకపోయాడు. ఏకలవ్య తన హృదయంలో అప్పటికే ద్రోణాచార్యుడిని తన గురువుగా అంగీకరించాడు. ఇంటికి వెళ్లి తన గురువు విగ్రహాన్ని తయారుచేశాడు. తరువాతి సంవత్సరాలలో, చిత్తశుద్ధి, అభ్యాసంతో, అతను విలువిద్యను నేర్చుకున్నాడు. ద్రోణాచార్యుడు, 'ఏక్లవ్యా, నువ్వు నాకు కొంత గురుదక్షిణ ఇవ్వాలి. నీ కుడిచేతి బొటనవేలు నాకు ఇవ్వాలి.' బొటనవేలు లేకుండా విలువిద్య సాధన సాధ్యం కాదని ఏకలవ్యకు తెలుసు. ఏకలవ్య రెండో ఆలోచన లేకుండా తన కుడి చేతి బొటన వేలిని తన గురువుకు ఇచ్చాడు అనిఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఎస్‌సి నాయకులు ప్రేమ్ కుమార్, ఎస్‌సి సోదరులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సత్కరించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకమండలి

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకమండలి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కోట నరసింహం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ఈసందర్భంగా పాలకమండలి నూతన అద్యక్షుడు నరసింహంకు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. దేవస్థానం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీ దామోదర్‌ని కలిసిన సీఐ సోమయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏఆర్ దామోదర్‌ను గిద్దలూరు అర్బన్ సీఐ వై.వీర సోమయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



## పీర్ల ఊరేగింపులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

### - ఎమ్మెల్యే ఉగ్ర జోక్యంతో సద్దుమణిగిన వివాదం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో మొహరం పండుగ సందర్భంగా ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తొలి ఏకాదశి, మొహరం పండుగలు ఒకేరోజు రావడంతో ఉత్సవాల నిర్వహణ విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ పూరితమైన వాతావరణం నెలకొంది. కనిగిరిలోని బొడ్డు చావిడి వద్ద మొహరం వేడుకల నిర్వహణపై ఇరు వర్గాల మధ్య విభేదాలు చోటు చేసుకోవడంతో పాటు ఓవర్గం వారు పామూరు బస్టాండులో ధర్నా నిర్వహించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువు వర్గాలకు నచ్చజెప్పినప్పటికీ పరిస్థితి సద్దుమనగ లేదు. దీంతో మొహరం వేడుకల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తడంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అక్కడికి చేరుకొని ఇరు వర్గాల పెద్దలతో చర్చలు జరిపారు. పండుగ వేళ అందరూ కలిసి మెలసి ఉండాలని ఘర్షణలకు దిగితే మనమే నష్ట పోతామని సర్ది చెప్పారు. పోలీసుల భారీ బందోబస్తు నడుమ మొహరం పండుగ సందర్భంగా నిర్వహించుకునే పీర్ల ఉత్సవాలు బొడ్డు చావిడి వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

# ఒంగోలులో అట్టహాసంగా ఉషోదయ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డు, ఒంగోలు పబ్లిక్ స్కూల్ ఎదురుగా నూతనంగా నెలకొల్పిన ఉషోదయ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం బుధవారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ లు, కెఎస్‌జి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శిద్ధా హనుమంతరావు, సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్‌రావులు హాజరైయ్యారు. ముందుగా అతిథులకు నిర్వహకులు పుష్ప గుచ్చాలతో సాదర స్వాగతం పలికారు. వివిధ విభాగాలను అతిథులు ప్రారంభించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ ఉషోదయ సూపర్ మార్కెట్ ఒంగోలులో 31వ బ్రాంచ్ నెలకొల్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజల మన్ననలు అందుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నేతలు ఉన్నారు.

### 31వ స్టోర్‌ను ప్రారంభించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల



## కొత్త అడ్మిషన్లలో ప్రకాశం విజయ దుందుభి:రామయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ (అటానమస్) ఈ ఏడాది ప్రవేశాలలో విజయ దుందుభి మోగించింది. సివిల్, మెకానికల్ బ్రాంచీలు మినహా అన్ని బ్రాంచీలు 100 శాతం కౌన్సిలింగ్ సీట్ల భర్తీ అయ్యాయని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేనేజ్మెంట్ సీట్లు పది రోజుల క్రితమే నూరుశాతం భర్తీ అయినట్లు ఆయన వెల్లడించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ పై మరోసారి విశ్వాసంతో తమ కాలేజీని ఎంపిక చేసుకున్నందుకు రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. వారి పిల్లలను తగిన రీతిలో తీర్చిదిద్ది విశ్వాసాన్ని నిలుపుకుంటామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. "ఒక చేత డిగ్రీ - మరో చేత ఉద్యోగ పత్రం" హామీని నిలబెట్టుకొని భవిష్యత్తు తరాల పిల్లలను కూడా తమ కాలేజీలో చేర్చేలా వారి బిడ్డలను తీర్చిదిద్దామన్నారు. కంప్యూటర్ సైన్స్ (సిఎస్‌ఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఈసిఈ) బ్రాంచీలకు దీటుగా ఇతర బ్రాంచీల విద్యార్థులకు కూడా మంచి ఉపాధితో ప్రోత్సహిస్తామన్నారు. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకుంటున్న మెకానికల్ విద్యార్థులను హీరో హుండాయ్, ఆదాని కంపెనీలలో దాదాపు 40 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఉదాహరణగా పేర్కొన్నారు



## ఘనంగా 12 అడుగుల బాబా ప్రతిమ స్థాపన

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవస్థానం నందు తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 12 అడుగుల శ్రీ షిరిడి సాయిబాబా ప్రతిమను బుధవారం ఉదయం వేద పండితుల పూజా కార్యక్రమాలతో స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన సంధర్భంగా సాయి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కనిగిరి పట్టణానికి చెందిన సంగుబోట్ల ఇందు కుమార్ శర్మ, శ్రీ లక్ష్మి దంపతులు, కీర్తిశేషులు కుక్క పల్లి సుబ్బయ్య, వెంకట లక్ష్మమ్మ కుమారులు సాయిబాబా ప్రతిమను ఆలయానికి బహుకరించారు. విగ్రహ దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలను దేవస్థానం కమిటీ వారు అభినందించారు. ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వి.సి.రామశాస్త్రి, మండ్ల వెంకటేశ్వర్లు, టంగుటూరు గోవిందరావు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బద్వేటి కృష్ణమూర్తి, శ్రీ సాయి మహిళా సేవా బృందం పాల్గొన్నారు.



## ఘనంగా మొహరం వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఇమామే హసన్ ఇమామే హుస్సేన్ ఖాసీం వంశీకుల త్యాగనిరతికి ప్రత్యేకంగా మతసామ్రాస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహరం పీర్ల పండుగ పెద్ద సరిగెత్తు వేడుకలను మంగళవారం రాత్రి వెలిగండ్లలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రాంతంలోని పేర్ల చావిడిలో కొలువైన ఉన్న వీర్లకు విశిష్ట పూజలు చేశారు. మండలములోని కంగనపాడు చోడవరం చెంగ నరస పల్లి గ్రామాల్లో పేర్ల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆ చావిడి దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకర్షించినవి ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదానం చేశారు. అర్ధరాత్రి అగ్నిగుండంలో పీర్లను ఎత్తుకొని భక్తులు నిప్పులపై నడిచారు. అనంతరం బుధవారం ఉదయం గ్రామంలో ఊరేగించి మధ్యాహ్నం నుంచి గ్రామంలో ఉత్సవంతో వెళ్లి పాలేటి ఒడ్డున జల్దిలో పీర్లను కలిపారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు షరీఫ్ బాషా, గ్రామ పెద్దలు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారంచేడు మృతవీరులకు నివాళి

టంగుటూరు, మేజర్ న్యూస్: కారంచేడు మృత వీరులకు పలువురు దళిత నాయకులు బుధవారం సాయంత్రం ట్రంకు రోడ్డులోనే అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా దళిత నాయకుడు చప్పిడి



వెంగళరావు మాట్లాడుతూ కారంచేడులో దళితుల మీద అమానుషంగా దాడి చేసి చంపటం ఆనాడు దేశంలో సంచలనం కలిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అనేక దళిత నాయకులు మేధావులు సంఘసంస్కర్తలు పోరాడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తెచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు అశోక్ బాబు పలువురు దళిత నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శాక్తేయ యుగాలనాడు త్రిపురాంతకం క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు శివనామస్మరణతో అధిక సంఖ్యలో వచ్చి శివ శివ హరహర అంటూ దర్శించుకున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా ప్రపంచంలోనే రాతి శ్రీచక్రంపై నిర్మింపబడిన ఏకైక శివాలయం త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం ఈ ఆలయంలో తొలి ఏకాదశి రోజు అభిషేకం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేయించుకుని దర్శించుకున్న వారికి సకల సౌభాగ్యములు ఆరోగ్యం సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతం నుండి మంచిర్యాల, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఈ ఆలయంలోని దక్షిణామూర్తిని అపరాధేశ్వర స్వామిని శ్రీ త్రిపురాంబ త్రిపురాంతకేశ్వర స్వామి వారినిపూజలు చేసి దర్శించుకున్న వారికి కోరిన కోరికలు నెరవేరుతాయని ప్రగాఢ విశ్వాసంతో ఈ తొలి ఏకాదశి రోజున ఈ ఆలయానికి తండోపతండాలుగా వచ్చి శివ శివ హరహర అంటూ దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ వచ్చిన భక్తులకు అభిషేకాలు, పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. దేశంలోని అన్ని శివాలయాలకు భిన్నంగా నిర్మింపబడిన ఈ పవిత్ర శివ క్షేత్రానికి ప్రత్యేకత ఉండటంతో ఇక్కడికి వచ్చిన భక్తులు పంచామృతాలతో అభిషేకించి ఆ అభిషేకించిన తీర్థప్రసాదాలను సేవించి ఆశీర్వాదం పొందితే కోరిన కోరికలు తప్పక నెరవేరుతాయి అని ఎంతో దూరం నుండి ఈ ఆలయానికి ఈ తొలి ఏకాదశి వచ్చి ఉపవాసాలతో ఇక్కడ నిద్ర చేస్తుంటారు. ఈ క్రమంలోనే తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం అధిక సంఖ్యలో వచ్చి ఆలయ దిగువ భాగం





గల బ్రహ్మ సూత్రములు గల పంచలింగాలను కూడా దర్శించుకుని అనంతరం చెరువులో వెలసిన శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ చిన్నమస్తా దేవి అమ్మవారిని కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలోని ప్రధానార్చకులు పాలంక ప్రసాద్ శర్మ వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. తొలి ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుని వెళ్లడం ఎంతో చెప్పుకోదగిన విశేషం. స్వామివారిని దర్శించి వచ్చిన భక్తులకు ఆలయ సమీపంలోని అఖిలభారత బ్రాహ్మణ అన్నదాన సత్రం, కార్యసిద్ధి గణపతి ఆలయంలో, దేవస్థానం వారు కరివేన అన్నదాన సత్రం, ఆనంద నిలయంలోనూ వచ్చిన భక్తులకు ఉచితంగా అన్న ప్రసాదాలను అందజేశారు.

## మండలంలో ఘనంగా మొహరం వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: అన్ని మతాలకు అతీతమైన మొహరం పండుగ వేడుకలు మండలంలోని తుమ్మలచెరువు, తర్లుపాడు, చెన్నా రెడ్డిపల్లి, కలుజువ్వలపాడు, గొల్లపల్లి, పోతలపాడు, గానుగపెంట తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించేందుకు, మొక్కు బడులు తీర్చుకునేందుకు సుదూర ప్రాంతం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పశ్చిమ ప్రాంత మైన తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న హజరత్ ఖాసీం స్వాములకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ స్వాముల వద్ద అపారమైన మహిమలు ఉండడంతో గుంటూరు, విజయవాడ, నంద్యాల, కనిగిరి, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, నరసరావుపేట తదితర ప్రాంతం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ సందర్భంగా దర్గాలను మిరుమిట్లు గొల్పే విద్యుత్తు అలంకరణలతో,వివిధ రకాలవినోద కార్యక్రమాలు ఏర్పాటుచేసి, ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలను కూడా కల్పించి ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడమే ఆలయ నిర్వాహకుల బాధ్యత. దీంతో సుధూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలతోపాటు, పరిసర ప్రాంతాల నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొహరం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. పీర్లనుగ్రామ చావిడిల నుండి ఊరేగింపుగా గ్రామ శివారులో ఉన్న ఈద్ గల వద్దకు రాత్రి 7 గంటలకు చేరుకుంటారు. అక్కడ కాశీం సోములను జల్దిలో కలుపుకుని అక్కడనుండి తిరిగి ముస్లిం సోదరులందరూ అల్లాను కొలుచుకుంటూ నినాదాలు చేసుకుంటూ గ్రామచావడిలో భద్రపరుస్తారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దలు, ప్రజలుపాల్గొన్నారు.

## కొండేపి రోడ్డుకు మరమ్మత్తులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొండేపి రోడ్డుకు గ్రామపంచాయతీ నిధులతో మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. టంగుటూరులోని కొండేపి వెళ్లే రహదారిలో గత ఐదు సంవత్సరాలుగా రోడ్డులో గుంతలు పడి ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం రోడ్డు వేయకుండా అలాగే వదిలివేయడంతో రాత్రుల్లో ప్రయాణికులకు వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో టంగుటూరులోని ప్రముఖ నాయకులు స్పందించి గ్రామపంచాయతీ నిధులతో బుధవారం రోడ్డును మరమ్మత్తులు చేయటంతో ప్రయాణికులు వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: హిందువులు సంప్రదాయంగా తొలిపండుగగా జరుపుకునే తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా తొలిఏకాదశి వేడుకలను బుధవారం మండలంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం, భైరవకోన,శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం, పెద్దమ్మతల్లి దేవస్థానం, శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి ఇతర దేవస్థానంలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో భక్తులు ఉదయాన్నే సమీపంలోని దేవస్థానంలలో స్వామివార్లను అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానంలను తొలిఏకాదశి సందర్భంగా ప్రత్యేక అలంకరణలు చేశారు.



## మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి శ్రేణులు సత్కారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాస రావు గత ఆరు నెలల క్రితం గిద్దలూరు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి మున్సిపల్ కమిషనర్‌గా సమర్ధవంతంగా తన విధులు నిర్వహించి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి మన్ననలు పొందిన చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీకి బదిలీ వెళుతున్న సంధర్భంగా వారిని మున్సిపల్ ఆఫీస్‌లో శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు ఏం.రమణ పాల్గొనడం జరిగింది.

## పేద విద్యార్థులకు ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ ఆర్థిక సహాయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణానికి చెందిన ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు నంద్యాల ఖాసిం వలి పేద విద్యార్థులకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ బి, ఇస్మాయిల్ కొద్దిరోజుల క్రితం తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లి కూలి పనులకు వెళితే ఇల్లు గడుస్తుంది. ఇస్మాయిల్, హుస్సేన్ బి చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు నంద్యాల ఖాసిం వలి వారి చదువుల కోసం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫోన్ పే ద్వారా వారి అకౌంట్ కి నంద్యాల ఖాసీం వలి 50వేల రూపాయలు జమ చేశారు. ఇస్మాయిల్ ఇంటర్ ఫస్టియర్ చదువుతుండగా హుస్సేన్ బి ప్రస్తుతం బీఫార్మసీ చేస్తుంది. భవిష్యత్తులో కూడా వీరికి అండగా ఉంటామని ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ నంద్యాల ఖాసిం వలి వెల్లడించారు.



# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్నో ఉన్నత శిఖరాల అధిరోహిస్తూ నేటికీ స్వయం ప్రతిపత్తి అనగా అటానమస్ హోదా గల జిల్లాలోనే ఏకైక మహిళ డిగ్రీ కళాశాలగా నిలవడం అనేది గర్వకారణం అని ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళ్యాణి మాట్లాడుతూ మహిళాభివృద్ధి కొరకు 1984లో కేవలం రెండు కోర్సులతో మొదలైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 1996లో దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వం మహిళా కళాశాలగా అవతరించిందని తెలిపారు. సొంత భవనాలతో విశాలమైన ప్రాంగణంలో అత్యధిక వసతులతో ఈ కళాశాల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ అంటే నాక్ ద్వారా 2007లో బి ప్లస్, 2014లో బి, 2024లో ఏ ప్లస్ అది కూడా అత్యుత్తమ స్కోరు 3.35/4 సాధించి విజయ దుందుభి మోగించింది. నేటి నుండి పది సంవత్సరాల పాటు స్వయం ప్రతిపత్తిని సాధించిన ఏకైక మహిళా డిగ్రీ కళాశాలగా ప్రకాశం జిల్లాలోని తలమానికంగా నిలిచింది. ఇంతటి ఉన్నత స్థానాన్ని అందుకోడానికి ప్రోత్సహించిన కళాశాల ఉన్నత విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్‌కి సహకరించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం(ప్రస్తుతం), ఆచార్య నాగార్జున కాలేజీ(పూర్వం), స్థానిక నాయకులకు అభివృద్ధికి తోడ్పడిన దాతలకు తల్లిదండ్రులకు విద్యార్థినులకు కృతజ్ఞతలు తెలిపారు.






## భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలోని సుప్రసిద్ధ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పేరాల ముత్యాల పేటలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి చెట్టువద్ద భక్తులు లక్ష మల్లెపువ్వులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చెట్టుకు బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కూరగాయలతో దండను తయారు చేసి అమ్మవారి చెట్టుకు అలంకరణ చేశారు. తెలుగువారి తొలిపండుగ తొలిఏకాదశి నాడు నియమ నిష్ఠలతో ఉపవాసదీక్షలను ఆచరిస్తే సకల పాపాలు తొలిగి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని అర్చకులు తెలిపారు.



## పలువురిని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలో బుధవారం మార్కాపురం వైస్సార్సీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పర్యటించి ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించారు. కంభం మండలం జంగంగుంట్ల గ్రామానికి చెందిన సబ్బసాని అంకమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇటీవల రోడ్ ప్రమాదానికి గురై మృతి చెందిన దేశిరెడ్డి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను అన్నా రాంబాబు పరామర్శించారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కందులాపురం గ్రామానికి చెందిన సోముల సుబ్బారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు వెంట కంభం మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తొలి ఏకాదశి పర్వదినాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ మహిళలు తమ ఇండ్లను శుభ్రపరుచుకుని తమ ఇష్ట దైవమైన విష్ణుమూర్తి దేవాలయాలకు, మండల కేంద్రంలోని కాశినాయన ఆశ్రమంలో, కంగనపాడు శివాలయంలో, మొగులూరు శిరిడి సాయి మందిరంలో, ఆర్.జి.పురం సాయి మందిరంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేవతామూర్తులకు పూజలు

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలో వెలసిన శ్రీ జ్ఞాన పరశురామ సమేత కాళహస్తీశ్వర స్వామి శివాలయం నందు ఏకాదశి సందర్భంగా ఘనంగా ఉదయం ఐదు గంటలకు పూజారి సుబ్బారావు ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు భక్తులు నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తులు పాల్గొని స్వామికి పంచామృతం కుంకుమార్చనతో పూజలు నిర్వహించారు. శివలింగానికి ప్రత్యేకంగా అభిషేకాలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సుబ్బారావు మాట్లాడుతూ కురిచేడు శివాలయానికి అత్యంత విశిష్టత కలిగిందని కోరి మొక్కుకుంటే వారి కోరికలు ఇట్టే తీరిపోతాయని మా వంశపారపర్యంగా ఎంతోమంది భక్తుల కోరికలు తీరటం మేము కంటితో చూసామన్నారు. శ్రీ జ్ఞాన పరశురామ సమేత కాళహస్తీశ్వర స్వామి నిష్ఠగా స్వామివారిని కొలిస్తే ఖచ్చితంగా వారి కోరికలు ఫలిస్తాయని ఫలించిన భక్తులు ఎన్నోసార్లు ఈ విషయాన్ని తమతో చర్చించారని కనుక భక్తులందరూ తొలి ఏకాదశి పర్వదినం నందు ఏకాగ్రతతో స్వామి వారిని పూజిస్తే వారికి విజయం సాధ్యమని కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఆయన తెలిపారు. ఉదయాన్నే కురిచేడు మండలానికి సంబంధించిన భక్తులు దేవాలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.





## 19న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆత్మీయ సన్మాన సభ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఈనెల 19వ తేది సాయంత్రం 6 గంటలకు శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీన సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంత్రం 3.00 గంటలకు ర్యాలీ పట్టణంలోని చర్చి సెంటర్ దగ్గర ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలు మాల వేసి ప్రారంభించి అక్కడినుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్. నందమూరి తారకరామారావు గారి విగ్రహలకు పూల మాలలు అలంకరించి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. కనుక నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో ఎస్సీలు పాల్గొని ఆత్మీయ సన్మానాన్ని జయప్రదం చేయాలని కోరుచున్నాము. ఈ సమావేశంలో చదలవాడ కొండయ్య,గోచిపాతల మోషే,పులి నాగరాజు,లింగాబత్తిన మాల్యాద్రి,రెబ్బవరపు మాల్యాద్రి బద్దిపూడి శిఖామణి,మట్టిగుంట శ్రీనివాసరావు, నత్త తిరుమలరావు,మనికే మాల్యాద్రి,దువ్వూరి రమేష్ బాబు,కరేటి ప్రభాకర్, బద్దిపూడి సంజీవరావు, మెండా లెనిన్ బాబు, తలారి సురేష్, ఉచ్చులూరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు



## పంటలసాగు హక్కుపత్రంతో రైతులకు సబ్సీడి విత్తనాలు,పంట రుణాలు, బీమా..

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రతి కౌలు రైతు తప్పని సరిగా పంటల సాగు హక్కు పత్రం తీసుకోవటం వల్ల విత్తనాలు సబ్సీడిలో పొందడమే కాక, పంట నష్టం, పసల్ భీమా, పంట రుణాలు వంటివి కూడా అందజేయటం జరుగుతుందని చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ పేర్కొన్నారు. చీమకుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో పంటసాగు హక్కుదారు పత్రములపై అన్ని గ్రామాలకు రైతులకు ఈ నెల 16వ తేది నుండి 20వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని బూదవాడ గ్రామంలోని సచివాలయంలో పంట సాగు హక్కుదారుల పత్రములపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ హాజరై మాట్లాడుతూ పంట సాగు హక్కుదారు చట్టం-2019పై రైతులకు అవగాహన కల్పిస్తూ, ఈ కార్డుల వల్ల భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్డు యొక్క కాల పరిమితి 11 నెలలు మాత్రమే అని తెలిపారు. కావున గ్రామంలోని కౌలు రైతులుమీ యొక్క దర ఖాస్తులను గ్రామ రెవిన్యూ అధికారికి ఇవ్వాలని తెలిపారు. అనంతరం గ్రామ రైతులకు వరి రకం ఎన్ఎల్ఆర్ 33892 సబ్సీడిపై విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, గ్రామ రెవిన్యూ అధికారి మారుతి, గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ముప్పా రోశయ్య హాస్పిటల్ లో అత్యాధునిక ల్యాప్ వార్ ఆపరేషన్ థియేటర్, డిజిటల్ ఎక్సరేమిషన్ ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అంతకుముందు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ముప్పా పేరయ్య దంపతులు, ఎమ్మెల్యే కు ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను పరామర్శించిన మంత్రి స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కట్టా వారి పాలెం గ్రామానికి చెందిన రావెళ్ల వెంకటరావు కుమార్తె రావెళ్ల శ్రావణిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. ముద్దులూరు కొండపి రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వెంకట్రావు అక్కడికక్కడే మృతి చెందగా ఆయన కుమార్తె తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న మంత్రి హుటాహుటిన కిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రావణి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని మంత్రి డా.డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన గొల్లపూడి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీ, కమ్యూనికేషన్, విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌ను సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి. మండలంలోని కొర్రపాటివారి పాలెం గ్రామానికి చెందిన గొల్లపూడి వేణు బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిగా పదవి చేపట్టాక మొదటి సారిగా కలిసిన వేణుబాబు నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ తెదేపా నాయకుల కృషిని నారా లోకేష్‌కు తెలియజేసి, అన్ని విధాల దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలుస్తుంది. దర్శి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కొరకు తెలుగు యువత చేస్తున్న కృషిని లోకేష్ బాబు గుర్తు చేస్తూ ప్రశంసించినట్లు తెలుస్తుంది. తాళ్లూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని నారా లోకేష్ ను గొల్లపూడి వేణుబాబు కోరగా పూర్తి సహకారం అందిస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ కొరకు కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు గౌరవం తప్పక దక్కడం ఖాయమని లోకేష్ బాబు అన్నట్లు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు తెలియజేశారు.



## శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

### విశేష పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆషాఢమాసం తొలిఏకాదశి సందర్భంగా చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో స్వామి వారికి తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు.మాజీమంత్రి శిద్దా రాఘవ రావు హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.శ్రీవారి ఆలయ అర్చకులు హరి కుమారాచార్యులు ఆద్వర్యంలో క్షేత్రంలో పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాత కాలంలో సుప్రభాత సేవ, విశేష అర్చనలు, సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహించి స్వామి వారిని విశేష పూలతో అలంకరించారు. భక్తులచే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బందితో కలసి శిద్దా రాఘవరావుకి స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలతో వేద ఆశీర్వాదాలు అందచేశారు. మద్ది వెంకట్రావు, రాజ్యలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు అందచేశారు.







## జిల్లా నూతన ఎస్పీగా దామోదర్

### శుభాకాంక్షలు తెలిపిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, షేక్ రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన ఏఆర్ దామోదర్‌కు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్



లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలు మాట్లాడుకున్నారు. వారి వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి

### చెన్నకేశవస్వామి ఆలయంలో మాగుంట, దామచర్ల, రియాజ్‌లు ప్రత్యేక పూజలు







ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఉమ్మడి ప్రకాశం జనసేనజిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు నగరంలోని నగరంలోని శివాలయం, చెన్నకేశవస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవతా మూర్తులను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఒంగోలు నగరంలో వేకువజాము నుండే శివాలయాలు, దేవాలయాలు వద్ద భక్తులు బారులు తీరారు. దేవతామూర్తులను దర్శించుకొని ఆశీస్సులను అందుకున్నారు.

## చంద్రబాబు ది అభివృద్ధి మార్గం - జగన్ ది విధ్వంస మార్గం

### ప్రజలకు సేవ చేసేందుకు టిడిపి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఐదేళ్లు జగన్ పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని, చంద్రబాబు ది అభివృద్ధి మార్గం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నగర పంచాయతీలోని 19వ వార్డ్‌లో బుధవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి ది అభివృద్ధి మార్గం వైసిపిది విధ్వంసం అని ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు సేవ చేస్తామన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి ప్రజల నాడి తెలిసిన నాయకుడు పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పరుగులు తీస్తూ పనిచేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా నిరూపిస్తూ ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. అభివృద్ధిలో పాటు పడిదర్శి ప్రాంతా అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి దోపిడీని అరికట్టి భవన కార్మికులను, ప్రజలను ఆదుకున్న ప్రభుత్వంగా ప్రజలు చంద్రన్నకు పవన్ కళ్యాణ్‌కి పాలాభిషేకం చేస్తున్నారు. రాజకీయం కోసం కొందరు ఇసుక పాలసీపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఇసుక దోపిడి ప్రజలకు తెలుసన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెంచిన పెన్షన్లు ఇంటి వద్ద పంపిణీ, నేరుగా కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ ఫీజు, త్వరలో అన్నా క్యాంటీన్‌ల ఏర్పాటు, మహిళలకు ఉచిత బస్ సర్వీసు, ఆంధ్ర ప్రజల ఆకాంక్ష అయిన ప్రజా రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పోలవరం పూర్తిచేయడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతర శ్రామికుని వలే పని చేస్తున్నారు. ఆయన స్ఫూర్తితో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం, ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దర్శిని మార్గదర్శక మార్చుకుందాం, నేను మీ సేవకురాలుగా దర్శి అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని తెలియజేశారు. కలెక్టర్‌ని కలిసి నియోజకవర్గంలోని సమస్యలను వివరించి అభివృద్ధికి సహకరించాలని కోరానని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులతో నిరంతరం మాట్లాడుతూ దర్శిని అభివృద్ధి పదంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తూనే ఉంటాను అని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు. వెనుకబడిన దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా చూడాలన్నదే నా అభిలాష. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దర్శి నియోజకవర్గాన్ని అన్ని నియోజకవర్గాలతో పోటీపడి మన కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కోసం పాటుపడదామని మరొకసారి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్ దారంశెట్టి నాగవేణి సుబ్బారావు, కౌన్సిలర్‌లు, టిడిపి నాయకులు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బాలినేనిపై చర్యలు తీసుకోండి

### - వన్ టౌన్ పోలీసుస్టేషన్‌లో సుబ్బారావుగుప్తా ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నన్ను అసభ్య పదజా లంతో దూషించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివా సరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య నేత, టిడిపి నాయకులు సుబ్బారావు గుప్తా డిమాండ్ చేశారు. బుధవారం నగర వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో బాలినేనిపై ఫిర్యాదు చేశారు. నగర పరిధిలోని క్విస్ కళాశాల ఎదురు నిర్మిస్తున్న శ్రీకరి విల్లాలో జరుగుతున్న అవినీతి అక్రమాలు బయటపెడతానని తాను చెప్పిన నేపథ్యంలో నాపై మాజీ మంత్రి, వైసిపి నేత బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రెస్ మీట్ పెట్టి అసభ్య పదజాలంతో విరుచుపడ్డారన్నారు. ఆయన మాటలతో తాను మానసిక క్షోభకు గురైయ్యానన్నారు. బాలినేనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసుకు అందించిన ఫిర్యాదులో సుబ్బారావు గుప్తా పేర్కొన్నారు. గుప్తా వెంట టిడిపి యువ నాయకులు రావూరి బుజ్జి, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కందులను పరామర్శించిన ఎంపీ మాగుంట



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయుంచుకున్న మార్కా పురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో స్వగృహంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి పరామర్శించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీని వాసులరెడ్డి ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ హెూదా



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూజిసి 2024-25 విద్యా సంవత్సరం నుంచి అటానమస్ హెూదా ఇవ్వడం జరిగింది. ఈ అటానమస్ హెూదా 10 సంవత్సరాలు పాటు అమలులో ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆటానమస్ హెూదా రావడం వల్ల కళాశాల మరింత అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థుల యొక్క జ్ఞానాన్ని మరియు ఉపాధి కల్పన నైపుణ్యాల్ని మరింతగా పెంపొందించడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ హెూదా వలన కళాశాల తమ సిలబస్ ను తామే రూపొందించుకునే వెసులుబాటు, కళాశాల విద్యార్థులకు తామే ఫైనల్ పరీక్షలు నిర్వహించుకునే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ స్వేచ్ఛ వలన విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే అనేక నూతన కోర్సులను ప్రవేశపెట్టి వారిని నూతన సమాజ అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దవచ్చునని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలోనే రాష్ట్రంలోనే అత్యధిక సిజిపిఏ 3.44 స్కోరు తో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించటం మరియు అటానమస్ హెూదా సాధించటం కళాశాల యొక్క ప్రతిభా పాటవాలకి ఒక గీటురాయని ఆయన అన్నారు. ఈ విధమైన ఘనతను సాధించడానికి సహకరించిన కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతన సిబ్బందికి, మరీ ముఖ్యంగా కళాశాల అభివృద్ధికి ఎంతో సహకరించిన పూర్వ విద్యార్థులకు, దాతలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాలకు ఎంతో సహకరించిన ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అటానమస్ హెూదా వచ్చిన సదవకాశాన్ని కందుకూరు మరియు పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు అందరూ వినియోగించుకొని, కళాశాలలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు మాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.



# 18 నుండి జనసేన సభ్యత్వం నమోదు ప్రారంభం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు జులై 18 నుండి జరుగుతుంది అని దర్శి జనసేన ఇంచార్జ్ గరికపాటి వెంకట్ తెలిపారు. జనసేన పార్టీ ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 28 వరకు జరగనున్న 4వ విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యకమంలో ప్రతి ఒక్క జనసేన నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే కొత్త సభ్యత్వ నమోదుతో పాటు, సభ్యత్వ రెన్యూవల్ కార్యక్రమం జరగాలని ఐదు మండలాల పార్టీ నాయకులను కోరారు. అంతేకాకుండా పవర్ షేరింగ్‌లో భాగంగా రేషన్ డీలర్ షిప్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ పదవులు గురించి పార్టీ శ్రేణులతో చర్చించారు.



# డీలర్స్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రసాద్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డీలర్స్ వైస్ ప్రెసిడెంట్‌గా ముండ్లమూరు మండలం కెల్లంపల్లి గ్రామంకు చెందిన దేవతి వరప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్స్ ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రసాద్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.

**ఆర్య వైశ్య సంఘం కార్యదర్శిగా ప్రసాద్...**

జిల్లా ఆర్యవైశ్య సంఘం అదనపు కార్యదర్శిగా కెల్లంపల్లి గ్రామానికి చెందిన దేవతి వర ప్రసాద్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు కోటా హనుమంతరావు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లబోతు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మువ్వల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దేవతివరప్రసాద్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలో ని పామూరు రోడ్డు నందు సర్వేనెంబర్ 875-2 లోని య 0.48 సెంట్లు కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు,కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం సిపిఐ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు కాపాడాలని కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి సొమ్ము చేసుకుంటుంటే రెవిన్యూ యంత్రాంగం చోద్యం చూస్తూ సహరిస్తుందని తహసీల్దారు కార్యాలయానికి అత్యంత సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడలేని దయనీయస్థితిలో రెవిన్యూ వ్యవస్థ కొనసాగుతుందని ఆయన అన్నారు. అదే ప్రభుత్వ స్థలంలో పేదవారు రెండు సెంట్లు స్థలంలో గుడిసెలు వేసుకుంటే హుటాహుటిన వెళ్లి గుడిసెలను తొలగించే రెవిన్యూ యంత్రాంగం భూ కబ్జాదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆ చర్యలు భూకబ్జాదారులకు వర్తించవా అని రెవిన్యూ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడంతోపాటుగా ప్రభుత్వ స్థలాలను



ఆక్రమించిన భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సోనా రాజు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

## అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజలు

## నిర్వహించిన గునుపూడి దంపతులు



పొదిలి, మేజర్ న్యూస్ : తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు బుధ వారం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ సందర్భంగా అంకాల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా అమ్మవారు శ్రీ నారాయణి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థాన నిర్మాణ దాత గునుపూడి భాస్కర్ , ధర్మపత్ని మాధవి కుమారుడు చేతన్ బాబు చే అభిషేకాభి అర్చనలు నిర్వహించారు .ఈ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ రమణాచార్యులు చే జరుపబడినవి . ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో షిరిడి సాయిబాబా దేవస్థాన అధ్యక్షులు కలువా సత్యనారాయణ, సామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, యాదాల వెంకటేశ్వర్లు, ఇన్నమూరి నారాయణ, కొండవీటి సాంబశివరావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం లోని దారం వారి పాలెం గ్రామానికి చెందిన మేడగం చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాలి రెడ్డి, వయసు 21 సంవత్సరం, దారంవారిపాలెం గ్రామంలో ఈనెల 16వ తేదీన మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో మృతుడు పొలమునకు వెళ్లినట్టు, పొలం దగ్గర దిగుడు బావిలోనికి మంచినీళ్లకు వెళ్లినట్లు ప్రమాదవశాత్తు కాలుజారి నీళ్లల్లో పడి ఈత రాక మునిగి చనిపోయినట్లు, బుధవారం ఉదయం 8 గంటలకి బావిలోని మృతుడు శవమును బయటకు తీసినట్లు, ఫిర్యాది తండ్రి మేడగం బాలి రెడ్డి ఫిర్యాదు మేరకు తాళ్లూరు ఏఎస్ఐ జి.మోహన్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు బిటెక్ సెకండియర్, పంజాబు రాష్ట్రంలో చదువుతున్నట్లు సమాచారమని ఏఎస్ఐ మోహన్ రావు తెలిపారు.

# మాధవ స్వామికి ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరుపాడు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత మాధవ స్వామి దేవాలయం, శ్రీ గంగా పర్వత వర్ధిని సోమేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వార్లకు బుధవారం గ్రామంలో ఊరేగింపు ఘనంగా మేళ తాళాలతో జరిగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలంరెడ్డి రమణారెడ్డి, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, మనోజ్ రెడ్డి, పులి ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, బాలకోటి రెడ్డి, సంగన భాస్కర్ రెడ్డి, గుజ్జుల రాము, ఎదురూరి కృష్ణ, సన్నపురెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పూజారులు నుదురుపాటి రమణయ్య, ఉద్దండం రమణయ్య, వాసు, పూజారులు స్వామి వార్లను అలంకరించి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో గుడికి మైక్ సెట్ బహుకరణ



అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వ ర్యంలో చుండూరి రామారావు వెంకట సుశీల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర రావు సౌజన్యంతో అద్దంకి కొత్తపేట లోని శ్రీ మహాలక్ష్మి తల్లి అమ్మవారి దేవస్థానమునకు ఒక మైక్ సెట్ నాలుగు కుర్చీలను బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అందరూ కుల మత వర్గ బేధాలు లేకుండా సమాజం లోని అన్ని వర్గాలు సామరస్యంతో కలసి మెలసి జీవించాలని, అపుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.తొలి ఏకాదశి పండుగ పర్వదినం రోజున ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన దాత చుండూరి మురళీ సుధాకరరావుని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, ఊటుకూరు రామకోటేశ్వరరావు, నర్రా శ్రీలక్ష్మి, సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, పసుపులేటి ఆంజనేయులు, పూర్ణ చంద్రరావు, కూకట్ల సుబ్బారావు, యర్రమోతు రమేష్ పాల్గొన్నారు.

# 5వ వార్డులో పర్యటించిన పురపాలక కమిషనర్



అద్దంకి మేజర్ న్యూస్: పట్టణంలోని ఐదవ వార్డు పరిధిలో గల రాజీవ్ కాలనీ, రామ్ నగర్ ప్రాంతాలలో పురపాలక కమిషనర్ సత్యనారాయణ సచివాలయం సిబ్బంది మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి పర్యటించారు. వార్డులోనీ ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలైనా మురుగు కాలవలు, సిమెంట్ రోడ్ల నిర్మాణాలను, కరెంటు స్తంభాల ఏర్పాటు వీధిలైట్లు వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. త్వరితగతిన సమస్యల పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ సత్యనారాయణ తెలియజేశారు. కార్యక్రమంలో కమిషనర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, తెదేపా నేతలు వడ్డవల్లి పూర్ణచంద్రరావు, అనిల్, వెంకట్రావు ఉన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పూజలు



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం లోగల విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా పూజా కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పురహితులు ముల్లా మూరు మోహనా చారి ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. భక్తులకు తీర్థప్రసాదాలు. ( గుగ్గిళ్ళు, పేలపిండి.) ను భక్తులకు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ పొన్న పల్లి బ్రహ్మానందం, శాశ్విత ధర్మకర్త అనంత వెంకట సుబ్బారావు, అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ చెన్ను పల్లి శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి ఏలూరి వీర బ్రహ్మచారి, సభ్యులు మిద్దెబోయిన ఆంజనేయరాజు,అద్దంకి రమేష్, నాగులపాడు సొసైటీ చైర్మన్ మాలాది నాగరాజు, టీడీపీపార్టీ నాయకులు చెన్నుపల్లి కోటిలింగాచారి, ఏజెండ్ల ఆంజనేయులు, కార్పెంటర్ యూనియన్ సంఘ గౌరవాధ్యక్షులు పొన్నపల్లి మల్లికార్జున, అనంతు మురళి రామ్మోహన్రావు మరియు భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పేరలి గ్రామంలో చోటు చేసికొంది.గ్రామస్తుల కథనం ప్రకారం కర్లపాలెం మండలం పేరలి పడమర యాదవపాలెంకు చెందిన దబ్బుకుటి నాగయ్య ( 41)ఈ నెల 15 న చీరాల కూలి పనికి వెళ్లి వస్తూ ఈపురుపాలెం వద్ద బైక్ అదుపు తప్పి కింది పడి తీవ్రగాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యం కోసం చీరాల నుంచి గుంటూరు ప్రవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ 16 వ తారీకు రాత్రి మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం నాగయ్య భౌతిక కాయంను పేరలి తీసుకురానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా ఆలయాలలో ఏకాదశి పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పలు దేవాలయాలలో ఏకాదశి పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లపాలెం అగ్రహారంలో ని శ్రీ జనార్ధనస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ,విష్ణు సహస్రనామ పారాయణంను భక్తులు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించా రు. కర్లపాలెం గ్రామ దేవత పెద్దింటమ్మ తల్లికి కూరగా యలతో శాకాంబరీ దేవిగా కూరగాయలతో అలంకరణ చేసి భజనలు చేశారు.చింతాయపాలెం గ్రామ సర్పంచ్ పీ తా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గౌడపాలెం పోతురాజు స్వామి ఆలయం నుంచి మేళతాళాలతో సంబరాలు నిర్వహిస్తూ పెద్దింటమ్మ తల్లికి గ్రామస్తులతో కలసి సారె సమర్పించారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలి

**- జనసేన పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు ఆలా అనిల్**



చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పదివేలమంది కార్యకర్తలే లక్ష్యంగా జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తల నమోదు కార్యక్రమం చేపట్టామని జనసేన పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు అలా అనిల్ కుమార్ అన్నారు. చీరాల సప్తగిరి లాడ్జిలో జనసేనా పార్టీ క్రియాశీలక సభ్యత్వలపై విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలా అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే యాభై మంది కార్యకర్తల పేర్లు పార్టీ రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లామని పార్టీ తరపున ఒకే చేశాక పేర్లు ప్రకటిస్తామని అన్నారు.పార్టీలో చేరిన యాభై మంది క్రియాశీలక కార్యకర్తలకు మనిషికి రెండువందల మంది కార్యకర్తలను చేర్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామ ని, చీరాలలో పదివేల మంది కార్యకర్తలను పార్టీలో తయారు చేయడమే లక్ష్యమని అన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయలు భీమా పార్టీ అందిస్తుందని, ప్రమాదంలో ఏవైనా గాయలైతే యాభైవేల రూపాయలు భీమా ఇస్తుందని కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.జనసేన క్రియాశీల సభ్యత్వాన్ని ప్రతి జనసైనికుడు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్కే నాయుడు, పద్మిని, చేనేత వికాస విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బుద్ధి శ్రీ హర్ష,జిల్లా ఉపాధ్యక్షుడు పింజల సంతోష్, సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, ఆలా శ్రీధర్, రవిశెట్టి వెంకట సాంబశివరావు, మైనార్టీ నాయకులు షేక్ హారూన్ బాషా, షేక్ కాలేషా, యువనాయకులు తోట అశోక్ చక్రవర్తి, వీరమహిళ వంగవల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కారంచేడు మృతవీరులకు ఘన నివాళి

చీరాల, మేజర్‌న్యూస్: కారంచేడు మృతవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని విజయనగర కాలనీ గ్రామంలో రుద్రక్షేత్రం వద్ద 39వ సంస్మరణ సభను గ్రామ పెద్దలు నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత, ప్రజా సంఘాల నాయకులు కారంచేడు మృత వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళితులందరు ఐక్యంగా ఉండాలని ఐక్యత లోపంతోనే దళితులపై పెత్తందార్లు దాడులకు తెగబడుతున్నారు అన్నారు. కారంచేడు ఘటనలో దళితులు ఇతర ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున చేసిన ఐక్య ఉద్యమ ఫలితంగానే నేడు విజయనగర కాలని ఏర్పడింది అన్నారు. దళితులు అందరం ఐక్యమత్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా కాలనీలో మృతవీరుల దినోత్సవ ర్యాలీని నిర్వహించి రుధిర క్షేత్రం వద్ద మృత వీరులకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విప్లవ కళాకారుడు గద్దర్ గతంలో పాడిన కారంచేడు ఘటనపై ఆయన పాడిన దళిత పులులమ్మ పాటను



నూకతోటి శరత్ అదే పాటను తిరిగి ప్రస్తుత సాంకేతిక వాయిద్యాలతో స్వయంగా పాడి ఆ పాటను ఆవిష్కరించడం జరిగింది. దుడ్డు భాస్కర్ రావు సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో తేళ్ళ వెంకటస్వామి, దుడ్డు సుందరరావు, నూకతోటి బాబూరావు, కృపాకర్ మాదిగ, బాబూరావు, పిల్లి మాణిక్యారావు, భగత్ సింగ్, తేళ్ల రవికుమార్, తేళ్ల సుబ్బారావు, బుడంగుంట్ల లక్ష్మి నరసయ్య మాదిగ, గొరెపాటి రవి, వంగేవరపు రమేష్, గ్రామ పెద్ద తేళ్ళ లక్ష్మి ప్రసాద్, తేళ్ల దేవదనం, తేళ్ల ప్రసాద్, కంచర్ల చిట్టి బాబు, దుడ్డు ఏసుపాదం, తేళ్ల లక్ష్మయ్య, చుండూరి వీరయ్య, బొంత అంకయ్య, జోసఫ్, తేళ్ల సైమన్, నాగేంద్ర, కాటిమార్క్, దుడ్డు వెంకటేశ్వర్లు, తేళ్ల బోయేజు, పలువురు పాల్గొన్నారు.

**మృత వీరులకు నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు**

కారంచేడు మృత వీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం విజయనగర కాలనిలో ఉన్న రుద్రక్షేత్రం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, ఎన్.బాబురావు, ఎం.వసంతరావులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాలని గ్రామ పెద్దలు ఏర్పాటుచేసిన 39వ సంస్మరణకు హాజరైయ్యారు. వారు మాట్లాడుతూ కారంచేడు ఘటన దేశ చరిత్రలో ఎప్పటికి నిలిచి ఉంటుంది అన్నారు. అయితే దళితులపై అనేక చోట్ల నేటికీ దాడులు నేటికీ జరుగుతునే ఉన్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు చట్టాలను కట్టుదిట్టం చేసి దళిత ఉతులకి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దళితుల హక్కులను కాలరాసే విధంగా చేస్తున్న బిజెపి కుట్రలను దళితులు అందరూ ఐక్యమత్యంతో పోరాడాలి అన్నారు.

# ఘనంగా మొహర్రం పండగ ఉత్సవాలు

కురిచేడు, మేజర్‌న్యూస్: మొహరం పండగ పర్వదినాన్ని కురిచేడు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో పీర్ల పండుగను అత్యంత వైభవంగా కనుల పండగ కులమతాలకతీతంగా భక్తులు నిర్వహించారు. భక్తులు కులమతాలకతీతంగా హిందూ-ముస్లిం సోదరులు కలిసి ఒక మత సాంప్రదాయక పండగను జరుపుకునే పండగల్లో ప్రధానమైనది పీర్ల పండగ మొహరంగా చెప్పవచ్చు. దీని అనుసరిస్తూ కొంతమంది తమ కుటుంబంలో పేర్లను కూడా హుస్సేన్ లాలయ్య లాలమ్మ వంటి పేర్లు పెట్టుకోవడం భారతదేశ ఐక్యతకు చిహ్నం అని చెప్పవచ్చు. మొహారం పండుగను కురిచేడులో నాలుగు సావిడ్లలో హిందూ ముస్లిమ్స్ భక్తులు కలిసి ఎంతో ఉత్సాహంగా ఊరేగింపు చేస్తూ ఆనందంగా నీళ్ల పడేశారు. తల్లిపీరు, హసేన్, హుస్సేన్ పీర్లు ఆడిస్తూ ఊరేగించుకుంటూ పోయి ఈ జాతర చేస్తారు. చిన్న సరిగెత్తు, పెద్ద



సరిగెత్తని జరుపుకొని మరుసటి రోజు గుండాల్లో పెద్దపెద్ద మంటలు వేసి చల్లారిన తర్వాత నిప్పు కనుమల్లో భక్తులు పీర్లని ఎత్తుకొని గుండంలో అటు ఇటు తిరుగుతూ తమ భక్తిని చాటుకుంటారు. పీర్ల పండగ ప్రజల నమ్మకానికి ప్రతీక. ఏది ఏమైనప్పటికీ పీర్ల పండగ అన్ని మతాలవారు కలిసి జరుపుకోవడం శుభదాయకమని చెప్పవచ్చు.

# బియ్యం, కందిపప్పు ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు పేదలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తుందని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కర్లపాలెం సిద్దేశ్వర రైస్ మిల్లు ప్రాంగణంలో బాపట్ల తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు ప్రత్యేక కౌంటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ లో బియ్యం ,కందిపప్పు ధరలు పెరుగుతున్నాయన్నారు.ప్రత్యేక కౌంటర్లో మేలైన బియ్యం కేజీ 49 ,కందిపప్పు కేజీ 160 రూపాయలకు విక్రయాలు జరుగుతున్నాయన్నారు.వీటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.మాజీ జడ్పీటిసి గంపుల కన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి కావడంతో ప్రజల కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారని కొనియా



డారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ విలియమ్స్, సివిల్ సప్లై డిటి ఓంకార్ ,తసీల్దార్ నిర్మలానంద బాబా, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత ,మంతెన వెంకటరామరాజు( బొట్టులరాజు) ,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పబ్బిశెట్టి వెంకటరం గరావు ,ప్రసాద్ ,పువ్వాడ సత్యం ,బొమ్మిశెట్టి ప్రభాకరరావు ,రావి నాగిరెడ్డి ,దోగుపర్తి వేణు, కొమ్మూరి రావి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులలో ఉండాలి

## జడ్పీటీసీ సభ్యులు ఎన్ సుబ్బయ్య

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వైద్య పరంగా రోగులకు డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండా లని టిడిపి పార్టీ నాయకుడు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నం సామాజిక ప్రభుత్వ వైద్యశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను సిబ్బందిని పిలిపించి మాట్లాడారు. గతంలో రోగులకు ఎటువంటి వైద్య సేవలు అందించారో గతం నాస్తి టిడిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల నలో వైద్య రంగాన్ని పేద ప్రజలకు అందుబాటులో ఉంచేం దుకు వేలకోట్లు నిధులు విడుదల చేస్తున్నారని అందుచే ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు సిబ్బంది రోగులకు అందుబా టులో ఉండి రోగులకు ప్రభుత్వ వైద్యశాల అనే భావన మనసులో



రానివ్వకుండా నాణ్యమైన వైద్యను అందించే బాధ్యత మీపై ఉందన్నారు. వైద్యశాలలో చిన్న చిన్న సమస్య ల వల్ల హాస్పటల్ వచ్చే రోగులను ఇబ్బందికి గురి చేయరా దన్నారు. వైద్యశాలలో సిబ్బంది కొరత గాని, మందుల కొరత గాని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు వస్తే మన రాష్ట్ర మంత్రి అనగానిసత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట టిడిపి నాయకులు ,ఖాదర్ బాబు, కీర్తి శ్రీను ,ఎన్ సుందరయ్య, డాక్టర్లు సిబ్బంది ఉన్నారు.

## సాయి జనరల్ స్టోర్‌లో ప్రత్యేక కౌంటర్లు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినియోగదారుల సౌకర్యార్థం కోసం ఉలవపాడు గ్రామంలోని అంబేద్కర్ బొమ్మ వెనుక ఉన్న సాయి జనరల్ స్టోర్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు స్థానిక తహశీల్దార్ చంద్రారెడ్డి బుధవారం తెలిపారు. ధరల నియంత్రణలో భాగంగా దేశవాళీ కందిపప్పు ప్రస్తుత మార్కెట్ కిలో ధర రూ.181లకి-160కి అందుబాటులో ఉంటుందని, నాణ్యమైన స్టీమ్ రైస్ ప్రస్తుత మార్కెట్ కిలో ధర (బి.పి.టి) రకం రూ.55.85లకి-49కి, అలాగే రా రైస్ కిలోధర రూ.52.40లకి-48కి అందుబాటులో ఉంటుందని తహశీల్దార్ తెలిపారు. రేషన్, ఆధార్ కార్డుతో సంబంధం లేకుం డా ఒక వ్యక్తికి కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం చొప్పున మండల పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉప యోగించుకోవల్సిందిగా ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: తొలి ఏకాదశి పర్వదినాన్ని మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించా రు. వర్షాలు సకాలంలో పడి వ్యవసాయం, పశువులు, గొర్రెలు వృద్ధి చెందాలని వాటికి విశేష పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో పలువురు గొర్రెల కాపరులు పాడిపశువులు అభివృద్ధి చెందాలని గొర్రెలకు పూజలు చేశారు. ఇక వివిధ గ్రామాల్లో రైతులు సేద్యం పనులకు సాగారు. ఈ కార్యక్రమాల్లో గొర్ల సోమయ్య, వడ్లమూడి వెంకట్రావు, ఆంజనేయులు, కోటయ్య, గోపి, కొండలు, బట్టు వాసు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల గురించి మాట్లాడే నైతిక అర్హత నీకెక్కడిది అశోక్ బాబూ!

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యుల గురించి వాసవి దేవస్థానం గురించి మాట్లాడే నైతిక అర్హత వైసిపి నాయకుడైన అశోక బాబుకు ఎక్కడిదని? ఏ అధికారంతో అలా మాట్లాడాలని భట్టిప్రోలు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘాలు,వ్యాపార సంఘాలు,దేవస్థాన కమిటీ సభ్యులు ప్రతిఘటన చేసి అశోక్ బాబు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయా సంఘాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ఆదివారం వైసీపీ నాయకుడు అశోక బాబు,ఆర్యవైశ్య సామాజిక వర్గానికి సంబంధించి వాసవి దేవస్థానం గురించి ఏమీ తెలుసునని ఆయా సంఘాలకు తోనుగుంట్ల సాయిబాబా చేసిన నిస్వార్థ సేవలు గురించి ఏమి తెలుసునని వారు ప్రశ్నించారు.గత 40 సంవత్సరాలుగా భట్టిప్రోలు గ్రామంలోనే కాదు జిల్లాలో రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. ఎక్కడ ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తక్షణమే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చరిత్ర సాయిబాబాదని,అక్రమంగా గాని అవినీతితో గాని ఏ రోజు ఎవరి దగ్గర ఒక్క రూపాయి తీసుకొన్న సందర్భాలు లేవన్నారు. అన్యాయంగా నిందలు వేయటం మాను కుంటే మంచిదని ఆయా సంఘాల ప్రతినిధులు అశోక బాబును హెచ్చరించారు.భట్టిప్రోలు గ్రామంలోని వ్యాపారస్తులపై అక్రమంగా దాడులు జరిపినప్పుడు



షాపులపై రౌడీలు దౌర్జన్యలు చేసిన సందర్భాలలో, ఆర్యవైశ్యులను అన్యాయంగా ఇబ్బందులు పెట్టిన సమయాలలో ఆపద్బాంధవుడులా అండగా నిలిచిన వ్యక్తి సాయిబాబా అన్నారు.తనకున్న అవకాశం మేరకు ప్రభుత్వ పరంగా ఆర్యవైశ్యులకు సహాయపడిన వ్యక్తి సాయిబాబా అని వారు పేర్కొన్నారు.భట్టిప్రోలు గ్రామంలో 60 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి నోచుకోకపోతే, సాయిబాబా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన15 సంవత్సరాల లో కోట్లాది రూపాయలు విరాళాలు సేకరించి దేవస్థానం అభివృద్ధి చేయడమే కాకుండా గతంలో ఎప్పుడూ జరగనట్టి ఎన్నో ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలను దేవస్థానంలో నిర్వహించి పరిసర మండలాలలో దేవాలయానికి ఒక గుర్తింపు తెచ్చిన వ్యక్తి సాయిబాబా అని వారు తెలిపారు.పెద్ద పెద్ద పట్టణాలలో సైతం లేని అమ్మవారి దివ్య రథాన్ని రూ 50 లక్షలతో తయారు చేయించి వార్షికంగా వేలమంది భక్తులతో తిరునాళ్లను జరిపిస్తున్న ఘనత సాయిబా బాకు దక్కిందని వారు తెలిపారు.ప్రతి కార్యక్రమానికి జరిగే జమా ఖర్చులు సభ దృష్టిలో పెట్టే నిజాయితీపరుడనివారన్నారు. దేవస్థానంలో నిధులు దోపిడీ అయినట్లు మీకు ఎలా తెలిసాయి, మీరు ఏ లెక్కలు చూశారు,ఏ కమిటీ సభ్యుడిని అడిగారు,మీరు ప్రెస్ మీట్ పెట్టిన సమయంలో ఒక ఆర్యవైశ్య ప్రముఖుడైన మీ ప్రక్కన ఉన్నారా దీనికి మీరు సమాధానం చెప్పగలరా?మేము చెబుతున్నాము ఎటువంటి దోపిడీకి దేవస్థానం గురికాలేదని,రాజకీయ లబ్ధి కోసం వాస్తవాలు తెలుసుకోకుండా పిచ్చిపిచ్చి మాటలు చౌకబారు విమర్శలు మానుకుంటే మంచి దని అశోక్ బాబుకు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు హితవుపలికారు. దేవస్థానం దోపిడీకి గురి అయినదన్న నీ ఆరోపణలకు,నీ వద్ద ఉన్న ఆధారాలు,సాక్ష్యాలు తీసుకువస్తే సాయిబాబా ని ప్రశ్నిస్తామని వారు తెలిపారు. ఆర్యవైశ్యులకు అండదండలుగా ఉండే సాయిబాబా పట్ల అనుచిత విమర్శలు మానుకుంటే మంచిదని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో తమ్మన రమేష్ బాబు,బొలిశెట్టి సునీల్ కుమార్,ఆలపాటి ఉపేంద్ర,చెన్న వెంకట ఉమా మహేశ్వరరావు,అద్దేపల్లి శ్రీనివాసరావు,కూరాళ్ళ రవికుమార్, బొలిశెట్టి శ్రీనివాసరావు, తూనుగుంట్ల గంగాధర్రావు, మాటూరు ఉమాశంకర్,బొలిశెట్టి వెంకటేశ్వరరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడు ప్రమాదవశాత్తు మృతి

-మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం అదుపు తప్పి, ప్రమాద వశాత్తు జరిగిన సంఘటనలో, వాహనంపై పయనిస్తున్న ఇరువురిలో ఒక వ్యక్తి మృతి చెందగా,మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. భట్టిప్రోలు ఎస్సై కాసుల శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, కొల్లూరు మండలం తురకపాలెం కు చెందిన వాగోలు కోటేశ్వరరావు, పాములు ఇరువురు బుధవారం ఉదయం తురకపాలెం నుండి వ్యవసాయ పని నిమిత్తం వెల్లటూరుకు వచ్చారు.వ్యవసాయ పనులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో వెల్లటూరు గ్రామం బయట ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రక్కనున్న కాలువలో బండితో సహా ఇరువురు పడిపోయారు. సంఘటన ప్రాంతంలో ఉన్న చెట్టుమోడుమొన ముఖానికి పొడుచుకోగా కోటేశ్వరరావు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.బైక్ వెనుక వైపున కూర్చున్న పాములు గాయాలతో బయటపడ్డాడు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేర మృదేహానికి శవ పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం లో బుధవారం జరిగిన తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెలుగు ప్రజలకు తొలి పండగ అయినా తొలి ఏకాదశి రోజున మహావిష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తే దేవదేవుని కరుణ కటాక్షములు మెండుగా ఉంటా యని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మం డలంలోని ప్రజలు తొలి ఏకాదశి నాడు ఉపవాసముండి తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రములు ధరించి ఆయా దేవాలయాలలో దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. టంగుటూరులోని విష్ణు దేవాలయంలో గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని వల్లూర మ్మ దేవాలయంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి వల్లూరమ్మ తల్లికి మొక్కుబడులను తీర్చుకున్నారు. టంగుటూరులోని గంగమ్మ తల్లి, పోలే రమ్మ తల్లి, అంగాల పరమేశ్వరి దేవాల యంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామం లోని దేవుళ్ళ ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు.

## రోడ్డు పక్కనే వ్యర్థాలు

- తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలను చెత్త సమస్య వీడడం లేదు. మండల కేంద్రమైన బల్లికురవ పోలీస్ స్టేషన్, వెలుగు కార్యాలయం వెళ్ళే వీధిలో చెత్త రోడ్లపై దర్శనమిస్తోంది. దీనికి తోడు కళేబరాలు కూడా రోడ్డు పైనే వేస్తున్నారు. దీంతో అటు వెళ్ళే వారు అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. ప్రధాన రహదారి పక్కనే, పశువైద్య శాల ప్రహరీ గోడ వద్ద ఉన్న ప్రదేశాలను డపింగ్ యార్డులుగా ఉపయోగిస్తుండంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అదికారులు పట్టించుకొని వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# జనసేన నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు నేటి నుండి అనగా జులై 18 నుండి 28 వరకు జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. బాపట్ల పట్టణం చీలు రోడ్డు నందు జనసేన కార్యాలయం లో నిర్వహించిన పత్రిక సమావేశంలో నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పార్టీ సభ్యత్వంతో పాటు బీమా ప్రవేశ పెట్టిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఇప్పటివరకు సుమారు 19 కోట్ల రూపాయల వరకు సభ్యత్వం కలిగిన జనసైనికులు ప్రమాదాలలో గాయపడిన, మరణించిన వారి ఇంటికి వెళ్లి బీమా సొమ్ము అందించారని ఆపదలో వారి ఇంట ఆపద్బాంధవుడిగా పవన్ కళ్యాణ్ అండగా ఉన్నారని తెలిపారు. నేటి నుంచి 28 వరకు క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వ నమోదు చెయ్యాలనే లక్ష్యంగా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు నామన వెంకట శివన్నారాయణ. నియోజకవర్గం లోని వివిధ బాధ్యతలలో ఉన్న నాయకులు, వీర మహి ళలు, ముఖ్యంగా గత సంవత్సరంలో క్రియాశీలక సభ్యత్వా లు చేయించిన వాలంటీర్లు, కొత్తగా సభ్యత్వాలు చేయిం చాలనుకునే పార్టీ వాలంటీర్లు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పది రోజులు పాటు సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.




# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన చాతుర్మాస్య వ్రతదీక్ష

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో బుధవారం చాతుర్మాస్య ప్రతిదీక్షలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో బుధవారం ఉదయం గం 9 లకు ఆగమ వర్యులు శ్రీమాన్ దీవి నాగ శేషు వారిచే జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ఉభయ భాషా ప్రవీణ హరి అన్నయ్య శాస్త్రి వారిచే ఓంకార పతాకావిష్కరణ జరిపారు.గం10 లకు ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని హరి అన్నయ్య శాస్త్రి నిర్వహించారు.గం 12లకు మహిళా భక్తులచే సాధన మండలి అధ్యక్షురాలు బుర్లె అరుణకు మారి నేతృత్వంలో కర్పూర యజ్ఞంను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం అరుణకుమారి మాట్లాడుతూ చాతు ర్మాస్య నాలుగు నెలలు,రోజుకు ఒక మాల(108)చొప్పున జరుగుతుందని,స్త్రీలు పురుషులు పిల్లలు ఎవరైనా ఈ వ్రతాన్ని చేయవచ్చునని అరుణకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా జెసీఎస్ కన్వీనర్ జన్మదిన వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మూర్తి రక్షణ నగర్ కు చెందిన వైయస్సార్సీపి బాపట్ల నియోజకవర్గ వైయస్సార్సీపి జెసిఎస్ కన్వీనర్ చింతల రాజశేఖర్ జన్మదిన వేడుకలు చీలు రోడ్డు ప్రాంతము నందు 1999 - 2000 సంవత్సరం పదో తరగతి ఏ బీ ఎం హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి స్నేహితుడైన చింతల రాజశేఖర్ చదువులో బాగా రాణించేవాడని, ఆటల్లోనూ ప్రథమ స్థానంలో నిలిచేవాడని నాగార్జున యూనివర్సిటీ లో పీజీ అభ్యసించి ఇంజనీరింగ్ కాలేజీ నందు ఆంగ్ల భాషలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించాడని అనంతరం రాజకీయాల్లో సేవ చేయాలనే ఆలోచనతో గడిచిన ప్రభుత్వంలో ఎన్నో సేవలు అదించాడని రానున్న రోజుల్లో రాజకీయాల్లో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నట్లు తెలిపారు.



## ఘనంగా పీర్ల మిలాఖత్ వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: పీర్ల మిలాఖత్ కార్యక్రమం బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో పీర్లను పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు నీళ్ల పోసి, టెంకాయలు కొట్టి మొక్కులు తీసుకున్నారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా వచ్చిన పడమటి పాలెం ,తూర్పు పాలెం ,విశ్వనాథపురం పీర్లు స్థానిక అమ్మవారి శాల వద్ద సలాం అందుకున్నాయి. పీర్లు సలాం అందుకున్న సమయంలో కులమ తాలకు అతీతంగా భక్తులు తమలపాకులు చల్లి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అల్విదా చదువుకుంటూ విషాదంతో పీర్ల స్నానం కోసం స్థానిక పెద్ద మసీదు సమీపంలోని భావి వద్దకు తీసుకు వెళ్లారు. పీర్ల మిలాఖత్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ మల్లికార్జునరావు ఆధ్వ ర్యంలో పొదిలి, కొనకనమిట్ల ఎస్ఐ లు జి కోటయ్య, మాధవరావు లు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



# పీర్ల పండగ మహోత్సవంలో తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపల్లి నందన వనం ఉమ్మనపల్లి హాజీపురం హనుమంతునిపాడు దాసరిపల్లి వీరరాం పురం గ్రామంలో మొహరం పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పీర్ల పండగ కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ అన్నారు. మండలంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యా లతో సిరిసంపదలతో ఉండే విధంగా ఆస్వామివారి కృపకు పాత్రుడై కరుణించాలని కోరుకు న్నారు. కార్యక్రమంలో వి.ఆర్.పురం అధ్యక్షులు ఉప్పుటూరి శ్రీనివాసులు, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతి రెడ్డి, కూడలి దాశరథ దేవిరెడ్డి రాజారెడ్డి, సానికొమ్ము రాజారెడ్డి, ఆలా బసవయ్య, కూరాకు బాలనారా యణ, ఓబుల కొండారెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వర్ రెడ్డి, సైకం వెంకటేశ్వర రెడ్డి, కొండేపోగు రాబర్ట్, మాజీ సర్పంచ్ కనమర్లపూడి వెంకటనారాయణ, గుంటేయ్య, ఎం.మల్లే, షేక్ అబ్దుల్, కాసిం పీరా, కాశయ్య, జయ రాములు, కాశి రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలు రైతు కార్డుపై గ్రామసభ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమేపల్లి రైతు సేవా కేంద్రం యందు సీజన్ మొదలైన వేళ రైతు సోదరులకు కౌలు కార్డు గురించి గ్రామ సభను నిర్వహించడం జరిగినది. ఈ గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి కె.నీరజ మాట్లాడుతూ పంట సాగు హక్కు చట్టం 2019 ప్రకారం కౌలు వేసుకునే ప్రతి రైతు సోదరులకు 11 నెలల కాల పరిమితితో కౌలు కార్డు (సిసిఆర్‌సి)ను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ అవకాశాన్ని కౌలు రైతు తప్పనిసరిగా సరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కౌలు కార్డును పొందిన తరవాత కౌలు వేసుకునే వ్యక్తికి అన్నదాత సుఖీభవ, పంట భీమా, పంట నష్టం పరిహారం వంటి వ్యవసాయ శాఖ నుండి వచ్చే ప్రతి పథకానికి కౌలు రైతులు కూడా అర్హులు అవుతారని తెలియపరిచారు. గ్రామ రెవెన్యూ అధికారి అయినా బి.దేవకరుణమ్మ మాట్లాడుతూ కౌలు రైతు కార్డుకి (సిసిఆర్‌సి)కావాల్సిన భూ యజమాని నుండి అంగీకారం పత్రం, భూ యజమాని ఆధార్ కార్డు, కౌలు రైతు ఆధార్ కార్డు, 2 పాస్ ఫొటో లను తీసుకురావాలని తెలియజేశారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ గుమ్మ అంకమ్మ, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపి క్రిష్ణ, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నల్లమల క్షేత్రానికి కాలినడకన భక్తులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారతదేశంలోని హిందువులకు తొలి పండుగ అయిన తొలి ఏకాదశి పండుగ సందర్భంగా పశ్చిమ ప్రాంతంలో కృష్ణ నది ఒడ్డున స్వయంభూగా వెలసిన శ్రీ పాలంకేశ్వరస్వామిని దర్శించుకు నేందుకు భక్తులు త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామపంచాయతీల నుండి భక్తి ప్రభత్తులతో అధిక సంఖ్యలో మినీ ఫోర్ వీల్ వాహనాల్లో మోటార్ సైకిల్ పై ట్రాక్టర్ల పై పాలకేశ్వరుని సన్నిధిలో ఒకరోజు ముందుగా చేరి శివనామ స్మరణతో జాగరణ చేసి అక్కడే నిద్ర చేస్తారు. ఈ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి కూడా త్రిపురాంతకం మీదుగా ఎర్రగొండపాలెం చేరుకొని అక్కడి నుండి గంజివారిపల్లి అటవీ ప్రాంతంలో కొంత దూరం కొందరు కాలినడకతో బయలుదేరి వెళ్లారు. పాలంకేశ్వరుని దర్శించుకుని ఏ భక్తుడైన లింగరూపంలో ఉన్న శివయ్యకు భక్తుడు తన మనసులో మాట చెప్పుకొని ప్రార్థిస్తే తప్పకుండా నెరవేరుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆ నమ్మకంతోనే అనుకున్న పనులు నెరవేరిన భక్తులు కోరుకున్న కోరికలు తీరాలని వెళ్లే భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి కృష్ణానది ఒడ్డున శివనామ స్మరణ చేసి కోరిన కోర్కెలు తీర్చే విధంగా భక్తి పూర్వకంగా శివయ్యను వేడుకుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం నుండే పాలకేశ్వరునిదగ్గరికి వెళ్లి ఆ రాత్రంతా శివనామస్మరణతో జాగరణ చేసి దర్శించుకుని మా మరుసటి రోజున నల్లమల అటవీ ప్రాంతం నుండి కాలిబాటన కొందరు, మరికొందరు మోటార్ సైకిల్ పైన నడిచి వెళ్లి ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శించుకుని అక్కడి నుండి శ్రీశైలం వెళ్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని తిరిగి ఇంటికి చేరుకుంటారు. ఈ క్రమంలోనే వందల సంఖ్యలో భక్తులు తరలి వెళ్లారు. ఈ అటవీ ప్రాంతంలో వెళ్లాలంటే క్రూరమైన జంతువులు, పులులు, ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు వంటి వన్యప్రాణులు కూడా సంచరిస్తుంటాయి. అయితే శివయ్య కోసం వెళ్లే భక్తులను ఏమి హింసించవు అందువలన భక్తులు శివయ్య మీద భారం వేసి శివనామస్మరణతో అడవుల్లో కాలిబాటన నడక సాగించడం చెప్పుకోదగిన విశేషం ఎక్కడైనా అటువైపు ప్రాంతంలో ఉండే క్రూరముగాలు మనుషులపై దాడి చేసి గాయపరుస్తుంటాయి అలాంటి ఇబ్బందులు లేకుండా ఈ మార్గంలో భక్తులు శివయ్య కోసం ఎన్నో కష్టాలకు వచ్చి వెళ్ళటం ఎంతో చెప్పుకోదగిన విశేషం ఈ విషయంలో అనాదిగా వస్తున్న ఈ ఆచారాన్ని పాటిస్తుంటారు.

అటవీ ప్రాంతంలో నివసించే పాములరులైన గిరిజనులు చెంచులు సుగాలీలు అధిక సంఖ్యలో అక్కడే నివాసం ఉంటారు ముఖ్యంగా చెంచులే శివయ్య ఆరాధిస్తుంటారు. ఎలాంటి జీవన వనరులు లేని అటవీ ప్రాంతంలో చెంచులు జీవనం చేస్తున్నారంటే ఆ శివయ్య మహిమనని మరువ లేమని చెప్పక తప్ప దన్న గొప్ప విషయం అనాది నుండి కూడా కాల్ నడకన వెళ్లి తిరిగి క్షేమంగా భక్తులు ఇంటికి చేరుతున్నారంటే శివయ్య ఆశీస్సులు కాక మరొకటి ఉంటాయని భక్తులు గొప్పగా చెప్తుంటారు ఎంత గొప్ప మహిమాన్విత క్షేత్రానికి ప్రభుత్వం రహదారి ఏర్పాటు చేస్తే భక్తులు రాకపోకలకు ఎంతో మేలు చేకూర్చున్నారు ఈ ప్రభుత్వంలోనైనా రహదారి నిర్మాణం చేపట్టి ఆలయ అభివృద్ధికి తోడ్పడిన విధంగా ఉంటుందని భక్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కారంచేడు ఉద్యమ ఫలితమే నేడు దళిత బహుజనల ఆత్మగౌరవం

## - కారంచేడు మృతవీరుల 39వ సంస్మరణ సభ, క్యాండిల్స్ ర్యాలీ -

ఒంగోలు, మేజర్‌న్యూస్ :కారంచేడు మృతవీరుల త్యాగ ఫలితమే నేడు దళిత, బహుజనుల ఆత్మగౌరవ ప్రతికఆని ఎంఎస్ఎస్ జిల్లా కన్వీనర్ తోరటి ఆనంద మాదిగ అన్నారు. బుధవారం ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో కారంచేడు మృతవీరుల 39వ సంస్కరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ పాల్గొని మాట్లాడారు. కారంచేడులో మాదిగలపై ఆనాడు అగ్రవర్ణాలు చేసిన మారణ కాండకు 39ఏళ్లు గడిచిందని అయినప్పటికీ కూడా వారి నెత్తుటి స్ఫూర్తితోనే నేడు దళిత ఉద్యమాలు, మానవతా ఉద్యమాలు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లాంటి ఉద్యమాలు పుట్టేందుకు ఆనాటి ఘటనే ఆధారమని ఆయన అన్నారు. సమాజంలో కులం పేరు చెప్పుకోవటా నికి భయపడే రోజుల నుండి కులాన్ని ఆత్మగౌరవ నినాదంగా ముందుకు తీసుకువచ్చింది. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారానే ఇది సాధ్యమైందన్నారు. కులాలకు ఆత్మగౌరవం, వారి




హక్కులు సాధించుకోవడంతోపాటు దళితులు, చిన్న కులా కారం చేడు మృతవీరులకు ఘన నివాళులర్పించారు అనంతరం ర్యాలీగా అంబే ద్కర్ భవనం నుండి చర్చి సెంటర్, కలెక్టరేట్ మీదుగా అంబేద్కర్, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎంఆర్పిఎస్ కన్వీనర్ తిరువీధుల బాబు మాదిగ, జిల్లా ఉద్యోగుల సంఘంకోశాధికారి జాలరావ్, తమ్ములూరి కిషోర్, జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి లక్కేన బోయిన, కోటేశ్వరరావు, రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు, ఆనాల సురేష్, బాలాజీ, కోటేశ్వరరావు సుబ్బారావు, మాదిగ లాయర్స్ ఫోరం నాయకులు పాటిబండ్ల బాబురావు, మాదిగ ఉద్యోగుల సంఘం నాయ కులు కొలకలూరి రవీంద్ర, ఆంజనేయులు, నారాయణ, విజయ్ కుమార్ సురేష్, కోటేశ్వరరావు, తదితర మాది రిజర్వేషన్ పోరాట సమితి తదితర నాయకులు పాల్గొన్నారు.

# దళితులు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలి: దళిత నేత నీలం నాగేంద్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కారంచేడు నరమేధం దళిత ఉద్యమానికి దిక్సూచి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో బుధవారం కారంచేడు మారణకాండ 39వ స్మారక కార్యక్రమంలో మృతులకు నాగేంద్ర నివాళి అర్పించారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ కారంచేడు ఉద్యమానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. వందేళ్ల తర్వాత కూడా కారంచేడు మృతవీరులను దేశవ్యాప్తంగా దళితులు స్మరించుకుంటారన్నారు. కారంచేడుకు ముందూ - కారంచేడు తర్వాత భారతదేశంలో అనేక చోట్ల దళితుల్ని కిరాతకంగా హత్య చేశారన్నారు. బీహార్, తమిళనాడు రాష్ట్రాల్లో జరిగిన మారణకాండలు, ఘటనలుగా మిగిలిపోయాయే తప్ప, ఉద్యమంగా రూపం తీసుకోలేదన్నారు. కారంచేడు, చుండూరు తరువాత అగ్రవర్ణ బూర్జువా పార్టీలు దళితుల పట్ల తమ పంథాను, అజెండాను మార్చుకున్నాయన్నారు.




గతంలో భౌతిక దాడులు ఎక్కువగా జరిగేవని, నేడు అంటరానితనం, వివక్ష స్థానంలో ఆర్థిక అణచివేత కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రకృతి సంపద మీద అగ్రకులాల అజమాయిషీ పెరిగిందన్నారు. దళితుల మనుగడ కోసం ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలు అనివార్యమని, రాజ్యాంగ హక్కుల్ని కాపాడుకోవడానికి దళితులు ఐక్యంగా, అప్రమత్తంగా ఉండాలని నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాకుమాను రవి, ఎరమాల శ్రీను, వరకుమార్, బొనిగల యోగయ్య పాల్గొన్నారు.

# ప్రమాదంలో లౌకిక, ప్రజాస్వామ్యం

## ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సామాజిక కార్యకర్త లక్ష్మీనారాయణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన ఎనిమిదవ లోక్సభ ఎన్నికలలో మోడీకి పారి మెజార్టీ తగ్గి సంకీర్ణ మంత్రి వర్గం ఏర్పడిన రాజ్యాంగ మౌలిక సూత్రాలైన లౌకిక, ప్రజాస్వామ్యానికి ప్రమాదం తొలగి పోలేదని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సామాజిక కార్యకర్త టి లక్ష్మీనారాయణ హెచ్చరించారు. ఒంగోలులోని మల్లయ్య లింగంభవనంలో ఆసరా ఆధ్వర్యంలో మోడీ 3.0 ప్రభుత్వం, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ అనే అంశంపై సభ నిర్వహించారు. ఈ సభకు ఆసరా కేంద్రం అధ్యక్షులు చెడిపోతి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లా డుతూ 18లోక్సభ ఎన్నికలలో భారతదేశ ప్రజాస్వామ్యం, లౌకిక వ్యవస్థ ప్రమాదం అనే అంశం ప్రధాన ఐజెండాగా మారింది అన్నారు. 1983లో పసి కోనగా ఉన్న బిజెపి నేడు గిరిజన, బీసీ వర్గాలలోకి చొచ్చుకు పోయిందని,



హిందుత్వ భావజాలం ఉన్న ఈ పార్టీకి రాజ్యాంగానికి ప్రమాదకరం అవుతుందని చెప్పారు. మతం వాదంగా కానీ, హిందుత్వవాదంగా ఏదైనా అది ప్రమాదమేనని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బి సిం గయ్య వందన సమర్పణ చేశారు. ఏపీ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వర్లు, ఆసరా సహాయ కార్యదర్శి ఎం సి వెంకటేశ్వర్లు, ఆసరా సభ్యులు సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు పావులూరి అంజయ్య పాల్గొన్నారు.